RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్


Epaper.Telanganapatrika.in

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :280 గురువారం, ఫిబ్రవరి 05, 2026, పేజీలు -20 వెల :5/-

## ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

● నరవణె పుస్తకం పై భయపడుతున్న ప్రభుత్వం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పార్లమెంటు ముందుంచాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో బుధవారం కూడా లోక్‌సభ ప్రారంభం అవ్వగానే ప్రతిపక్ష సభ్యులు ఈ ఒప్పందాలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగం పై ధన్యవాదాలు - మిగతా2లో

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి



సన్నబియ్యం తీసుకున్న వారంతా ఓటేయాలి

మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్

తెలంగాణ తల్లి మన సోనియమ్మ

మిర్యాలగూడ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు. విజయాన్ని అడ్డుకోలేరని - మిగతా2లో

## ఉమ్మడి జిల్లాలో పురపోరులో జోరు

- బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి
- ఎక్కడిక్కడ ప్రచారంలో నేతలు బిజీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కుట్రలు, కుతంత్రాలతో ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి మున్సిపల్ ఎన్నికలే నాంది పలుకుతాయని - మిగతా2లో



## వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

రాజకీయ వ్యభిచారి కాంగ్రెస్ అంటూ ఘాటు విమర్శలు

పోలీసులు నిష్పక్షపాతంగా ఉండాలని హితవు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. నిధులిచ్చేది మోదీ తెచ్చేది నేను మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి కాంగ్రెస్ ఇచ్చిన - మిగతా2లో

## స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పిటిషన్ల కొట్టివేత రాజ్యాంగ విరుద్ధమన్న కేటీఆర్
- సీఎం రేవంత్ ఆదేశాలతోనే స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపణ
- వీడియో సాక్ష్యాలున్నా ఆధారాలు లేవనడం హాస్యాస్పదమంటూ ట్వీట్

వివరాలు2లో





## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

ఇక్కడ ఆయన మాట విని ఓటేసే వారు లేరు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన - మిగతా2లో

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్

అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం

మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



తెలంగాణ పత్రిక ప్రతినిధి :తెలుగు సినీ పరిశ్రమ కు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కస్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ - మిగతా2లో

## ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

ఎస్సీఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు



తెలంగాణ పత్రిక ప్రతినిది తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని మనదేశ సంస్కృతి సంప్రదాయాల పై సీఎం రేవంత్ రెడ్డి - మిగతా12లో

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్

- పార్టీ మారిన దాఖలాలు లేవన్న స్పీకర్ 2
- స్పీకర్ తీర్పును స్వాగతించిన సంజయ్
- తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నాని వెల్లడి

## సంజయ్ ఇకనైనా బుద్ధిగా ఉండు

- కాంగ్రెస్ రాజకీయాలను వదులుకో
- ఎమ్మెల్యేకు జీవన్ రెడ్డి చురకలు



2

తెలంగాణ పత్రిక ప్రతినిధి స్పీకర్ తీర్పుతో అయినా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఇక కాంగ్రెస్ జోలికి రాకుంటే మంచిదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



## ఇంతకు మించిన ఆధారాలు ఇంకేముంటాయి స్పీకర్ గారు

- జగిత్యాల ఎమ్మెల్యే ఫిరాయింపు కేసులో స్పీకర్ తీరు పై కవిత ఆగ్రహం
- ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని విమర్శ
- స్పీకర్ తన పదవిలో ఉండి కాంగ్రెస్ నేతగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీరు పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో - మిగతా2లో

## తెలంగాణలో కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీలో మార్పులు


కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన విద్యుత్ నియంత్రణ మండలి

గతంలో దూరాన్ని బట్టి ఫీజు వసూలు చేసేవారు



12

## రూ.15 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ అధికారి



తెలంగాణ పత్రిక ప్రతినిధి జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్ ఎస్ఈ చిన్నారెడ్డి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు చిక్కాడు. రూ. 15 లక్షలు లంచం తీసుకుంటూ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఏసీబీ అధికారులు ఈరోజు జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం లో తనిఖీలు చేపట్టారు. కార్యాలయంలోని పత్రాలను పరిశీలిస్తున్నారు. చిన్నారెడ్డి ఆస్తులు, ఇతర అంశాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. బిల్లులు మంజూరు చేయడానికి తనకు 15 లక్షల లంచం ఇవ్వాలని ఒక కాంట్రాక్టర్‌ను డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

## ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

-మొదటిపేజీ తరువాయి

దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగం పై ధన్యవాదాలు తెలిపై తీర్మానంపై ప్రధాని మోడీ మాట్లాడడనున్నారు. ఇకపోతే భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె పుస్తకంలోని ఓ అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ఆ పుస్తకం చదివితే చైనా మన సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు మన దేశ నాయకత్వం దానిపై ఎలా స్పందించిందనే విషయం బయటపడిపోతుందని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఈ విషయంపై పార్లమెంటులో మాట్లాడనీయ కుండా చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా నాయకులు మాట్లాడేటప్పుడు కూడా పుస్తకాలు, పత్రికల గురించి ప్రస్తావిస్తార న్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవి. కానీ, ఇప్పుడు ఓ వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే ముందుకు తీసుకొస్తున్నారని విమర్శలు చేశారు. వారికి సంబంధించి ఏ విషయాలు బయటపడతాయోనని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే ఆ పుస్తకం ప్రచురణకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇంకా ప్రచురణ కాని నరవణె రాసిన పుస్తకాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రధాని మోదీ లోక్‌సభకు వస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ మోదీ వస్తే.. తానే స్వయంగా ఆయన వద్దకువెళ్లి ఈ పుస్తకాన్ని అందజేస్తానన్నారు.

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు‘ అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

## ఇంతకు మించిన ఆధారాలు ఇంకేముంటాయి స్పీకర్ గారు

-మొదటిపేజీ తరువాయి

పార్టీ ఫిరాయింపుల కేసులో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ఆమె వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే, గాంధీ భవన్‌కు వెళ్లి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొంటే అది పార్టీ ఫిరాయించినట్టు కాదా? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఇంతకంటే బలమైన ఆధారాలు ఇంకేం కావాలని కవిత స్పీకర్‌ను నిలదీశారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ బీ–ఫారాలను సదరు ఎమ్మెల్యేనే పంపిణీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, ఆ విషయం స్పీకర్ దృష్టికి రాలేదా? అని ఆమె అన్నారు. ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను కొట్టివేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. “రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి మీరు కాంగ్రెస్ పార్టీ నాయకుడిలా వ్యవహరిస్తున్నారని అనుకోవాలా? అదే నిజమైతే భారత రాజ్యాంగాన్ని, చట్టసభల ఔన్నత్యాన్ని మీరు ఎలా కాపాడగలుగుతారు?“ అంటూ కవిత స్పీకర్ తీరును తప్పుబట్టారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో స్పందించారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్

-మొదటిపేజీ తరువాయి

దీనికి సంబంధించిన గెజిట్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. సంజయ్‌పై అనర్హత కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇక, పార్టీ ఫిరాయిపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. సంజయ్ సహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19కి వాయిదా వేశారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యేకు కూడా క్లిన్ చిట్ ఇచ్చేశారు స్పీకర్. స్పీకర్ ఇచ్చిన తీర్పుపై జగిత్యాల ఎమ్మెల్యే స్పందిస్తూ... ’ నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. బీఆర్ఎస్ పార్టీలోనే గెలిచా. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చా. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ బిల్లులు ప్రవేశపెట్టి, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్ పార్టీని, అధిష్టానాన్ని విమర్శించలేదు. స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది ఎలక్షన్ కోసం కాదు.. అభివృద్ధి కోసం ఆరాటం. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా’ అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. నా జీతం నుంచి నెలకు రూ. 5 వేలు బీఆర్ఎస్ పార్టీకి కట్ అవుతున్నాయి. నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యానించారు. కడియం నీతులు చెప్పడం ఆపు. నువ్వు కాంగ్రెస్‌లో చేరావని స్పీకర్ ముందు అంగీకరించు. ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాలయాపన చేసి అనర్హత నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆధారాలు లేవని ఎనిమిది మందికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చారు‘ అని వివేకానంద తెలిపారు.

## సంజయ్ ఇకనైనా బుద్ధిగా ఉండు

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్ తీర్పుతో పద్ధతిగా ఉండు. నా కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టకు. నీ బీఆర్ఎస్ పార్టీలో నువ్వు కరెక్ట్‌గా ఉండు. నా పార్టీ అంతర్గత విషయాల్లో ఎందుకు వేలు పెడుతున్నావు?. అభివృద్ధి అంటే పక్కింట్లోకి కన్ను వేయడమా?. గడిచిన రెండు ఏళ్లలో సీఎం రేవంత్‌తో ఉండి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటీ చెప్పు.. సంజయ్?’ అని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. మరోవైపు ఏడాదిన్నర కాలంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనూ ఘాటుగా విమర్శించారు. తాజాగా మున్సిపల్ ఎన్నికల వేళ టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్టు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించినట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# ఉమ్మడి జిల్లాలో పురపోరులో జోరు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణను బీడు భూమిగా మార్చిన కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్‌తోనే నగర అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఇదిలావుంటే పురపాలక ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి పక్కా వ్యూహంతో దూసుకుని పోతోంది. ఉమ్మడి జిల్లాలో పురపాలక పీఠాలను కైవసం చేసుకునేందుకు ముఖ్య నేతలంతా రంగంలోకి దిగారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురైన అనుభవాలను క్రోడీకరించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే అద్భుతమైన ఫలితాలు రాబట్టేందుకు పని చేయాలని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కీలకమైన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటుగా ఆర్మూర్, బోధన్, భీంగల్ పురపాలక పీఠాలపై గులాబీ జెండాను ఎగురవేసేందుకు నేతలంతా రంగంలోకి దిగారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తన నియోజకవర్గంలోని భీంగల్ మున్సిపాలిటీని స్వాధీనం చేసుకునేందుకు అడుగులు వేస్తున్నారు. గెలుపు గుర్రాలనే ఎంపిక చేసి బరిలోకి దింపారు. ఆర్మూర్‌లో వరుసగా గులాబీ జెండాను రెపరెపలాడించేందుకు ఆశన్నగారి జీవన్ రెడ్డి చురుగ్గా వార్డుల్లో కలియ తిరుగుతున్నారు. బోధన్‌లో షకీల్ దంపతులు విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తూ దూసుకు పోతున్నారు. నిజామాబాద్ నగరంలో మరోసారి సత్తా చాటేందుకు బిగాల గణెళిశ్ గుప్తా తనదైన శైలిలో వ్యూహాలను రచిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో మొత్తం నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయి. కామారెడ్డి పురపాలక సంఘం లో వరుసగా మూడోసారి బీఆర్ఎస్ జెండాను ఎగిరేసేందుకు ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్ ప్రణాళికలు రచిస్తున్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి వీజీ గౌడ్‌తో సమన్వయం చేసుకుంటూ కార్యరంగంలో దూసుకు పోతున్నారు. అన్ని వార్డుల్లో కాంగ్రెస్, బీజేపీతో బలంగా తలబడే నాయకులకు కౌన్సిలర్ టికెట్లు కేటాయించి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మైనార్టీ ఏరియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏర్పడిన అసంతృప్తిని అనుకూలంగా మార్చుకునేందుకు గంప గోవర్ధన్ పాటు పడుతున్నారు.

# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగు తాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్టీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్టీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బ్జడెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్దిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్‌కు పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదని సీఎం విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం డిమాండ్ ఉందని, రాబోయే బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించి పేదల ఆత్మగౌరవాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజలపై కోపంతో ÷ూఒఃఅ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ÷ూఒఃఅ ప్రమాదంలో 8 మంది మృతి చెందితే మామ?అల్లుళ్లు సంబరాలు చేసుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. గంజి గతి లేని నాయకులు బెంజ్ కార్లు కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మిగితా నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి, కానీ ఓటు మాత్రం కాంగ్రెస్‌కే వేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని సీఎం ఆరోపిస్తూ.. జాతిపిత ఎవరన్న ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్‌నే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే తెలంగాణ తల్లి అని స్పష్టం చేశారు. రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు.

## స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకుంటున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను వరుసగా కొట్టివేయడం రాజ్యాంగానికి గొడ్డలిపెట్టు అని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే స్పీకర్ నడుచుకుంటున్నారని, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. సోషల్ మీడియాలో స్పందిస్తూ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌పై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సంజయ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా, ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితమని అన్నారు. ఈ చర్య ద్వారా స్పీకర్ తన పదవికే అవమానం తెస్తున్నారని, అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాస్తున్నారని మండిపడ్డారు. జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డే ఆ ఫిరాయింపు ఎమ్మెల్యేను విమర్శిస్తున్న తరుణంలో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికలంటే భయం పట్టుకుందని, అందుకే ఈ నాటకాలాడుతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయంతో కాంగ్రెస్ ఇంకా కోలుకోలేదని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాగ్రహం చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని అన్నారు. ఈ మొత్తం పార్టీ ఫిరాయింపుల వ్యవహారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని కేటీఆర్ ఆరోపించారు. ఆయన ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి రాహుల్ గాంధీ మౌనం వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

-మొదటిపేజీ తరువాయి

సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొన్నారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమీషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా అని అన్నారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు.తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.గాంధీభవన్ లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేల సంసారం..జిల్లా కాంగ్రెస్ ఆఫీసుల్లో మీటింగులు... వాళ్లే బి.ఫాంలు పంచుతున్నరు .స్పీకర్ అయినా మీ కళ్లకు కన్పించడం లేదా? స్పీకర్ పదవికి మచ్చ తేవడం న్యాయమేనా?.ప్రజలారా...ఓట్ల కోసం వచ్చే ఫిరాయింపు ఎమ్మెల్యేలను నిలదీయండి.వాళ్లు ఏ పార్టీలో ఉన్నారు...ఎందుకు ఓటేయాలని అడగండి మాకు భయపడి కేటీఆర్ సిరిసిల్లలోనే అడ్డాపెట్టి ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నారట.

# తర్నికల్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

**- తర్నికల్ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మీ పవన్ కుమార్ రెడ్డి**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 04



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన బన్నె వెంకటయ్య, రాచమల్ల అల్లాజీలు గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ మంజూరు కావడం జరిగింది, తర్నికల్ గ్రామ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మీ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బన్నె వెంకటయ్య కు 49 వేలు, రాచమల్ల అల్లాజీ 29 వేల చెక్కులను అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం చాలా ఉపయోగకరమైన పథకమని, ఈ పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లకు కలెక్టరేట్ లో ధృవీకరణ పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- భూ రికార్డుల పై భరోసా కల్పించేలా లైసెన్స్ సర్వేయర్ లు పని చేయాలి.**

పెద్దపల్లి,ప్రతినిధి ఫిబ్రవరి 04 ( తెలంగాణ పత్రిక )





భూ రికార్డుల పై రైతులకు, యాజమాన్యులకు భరోసా కల్పించేలా లైసెన్స్ సర్వేయర్ లు పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న 61 మంది సర్వేయర్లకు ధృవీకరణ లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. భూ భారతి చట్టం నియమ నిబంధనలు కూడా 90 రోజుల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్న విధంగా భూములకు భూ దార్ ప్రవేశపెడతామని మాట ఇచ్చామని, దీని కోసం అవసరమైన మేర లైసెన్స్ సర్వేయర్‌లు అందుబాటు లో ఉండే విధంగా వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి ప్రైవేట్ సర్వేయర్‌లను ప్రవేశ పెట్టామన్నారు. లైసెన్స్ సర్వేయర్ లుగా పని చేసేందుకు ఆసక్తిగల 10 వేల 120 మంది అభ్యర్థి నుంచి దరఖాస్తుల స్వీకరించి మొదటి విడతలో 6500 మందికి అవసరమైన శిక్షణ అందించి జెఎన్టీయూ ద్వారా నిర్వహించిన పరీక్షలు ఉత్తీర్ణత సాధించిన 3511 మందికి గతంలో లైసెన్స్ లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశామ న్నారు. రెండవ విడతలో మరో 6 వేల మధ్య అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు పెడితే 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని , నేడు మన పెద్దపల్లి జిల్లాలో అర్హత సంపాదించిన 61 మంది అభ్యర్థులకు లైసెన్సులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్‌లను మండలాల వారీగా ప్రతి అందు బాటులో ఉన్న భూమి ఆధారంగా అలాట్మెంట్ చేస్తామనిభూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియోగి ంచేందుకు రోవర్స్ సామాగ్రి ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి సోమేశ్వర్, ఆర్.డి.ఓ. గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఉన్నంత కాలమే మర్యాద.. లేదంటే యుద్ధమే!





**- శక్తి ఇచ్చారు.. అభివృద్ధి చేసి చూపిస్తా!**

**- ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం : మంత్రి పొంగులేటి**

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4 ఉమ్మడి కామన్ జిల్లా బ్యూరో

ఏదులాపురం : "రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది.. మీ శ్రీనన్న మంత్రిగా కీలక స్థానంలో ఉన్నాడు. మీ దీవెనలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది.. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 28, 29, 30 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.రావణ కాష్టాన్ని పారద్రోలారు. రాష్ట్ర ప్రజలు పదేళ్ల 'రావణాసుర' పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుంది.. అది లేనప్పుడు యుద్ధం చేయాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. కనీసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు.పార్టీ రంగులు చూడబోం.

**పేదరికమే ప్రామాణికం**

సొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు.

**పెద్ద కొడుకుగా బాధ్యత నాది..**

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక మేటి (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. మాటలు చెప్పే వారిని కాకుండా, పని చేసే వారిని గుర్తించాలని ప్రజలను కోరారు.


**డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పండి**

ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల బిక్షం (10వ వార్డు), పేరం వెంకటలక్ష్మి (11వ వార్డు), నూకల రామ్మోహన్ రెడ్డి (28వ వార్డు), వెంపటి ఉమ (29వ వార్డు), కొట్టం శిరీష (30వ వార్డు)లను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చైన్ మేన్ ఈ. రఘు సస్పెండ్.

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి ఫిబ్రవరి 04 ( తెలంగాణ పత్రిక )



విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చైన్ మేన్ ఈ. రఘు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో డిప్యూటీషన్ పై చైన్ మేన్ గా పని చేస్తున్న ఈ. రఘు విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనేకసార్లు మెమోలు జారీ చేసినప్పటికీ ఎటువంటి మార్పు లేకుండా జనవరి 13, 2026 నుంచి ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం గమనించామని మంథని ఆర్.డి.ఓ.నివేదిక సమర్పించారన్నారు.అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి కమాన్ పూర్ తహసిల్దార్ కార్యాలయం లో చైన్ మేన్ గా పనిచేస్తున్న ఈ. రఘు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా సస్పెండ్ చేస్తున్నట్లు, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ ఒక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# దూసుకుపోతున్న తొమ్మిదో వార్డులో బిజెపి అభ్యర్థి గంజి దుర్గ వెంకటేశం

**- 9వ వార్డు గంజి దుర్గ వెంకటేశం**



చండూరు తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 4 ఫిబ్రవరి

చండూరు మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు, 9వ వార్డు అభ్యర్థి గంజి దుర్గ వెంకటేశం బిజెపి గంజి దుర్గ వెంకటేశం సింబల్ పై 9వ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు గంజి దుర్గ వెంకటేశం తెలిపారు గంజి దుర్గ వెంకటేశం బిజెపిలో తొమ్మిదో వార్డులో త్రిముక పోరు గా మారింది, బిజెపి అభ్యర్థి గణ విజయానికి యువతలో బలమైన నాయకుడుగా, కాలనీ వాసులతో సంబంధాలు కలిగి ఉండడం, తన సామాజిక వర్గ బలం తనకు అండగా ఉండడం, స్థానికుడిగా కాలనీ సమస్యలు తెలిసి ఉండడం, గత కొంతకాలం నుంచి కాలనీ వాసులకు సహాయ సహకారాలు అందించడం తనకు కలిసొచ్చే అంశం. కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు.

# విలాసాగర్ బీరప్ప దేవాలయానికి విరాళాలు అందజేత



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలోని బీరప్ప దేవాలయానికి ఏనుగుల గంగయ్య 5000 రూపాయల విలువగల సీసీ కెమెరాను, పోలె కనకయ్య 50 వేల రూపాయల విలువగల గేట్లను అందించారు. కుల సంఘం ఆధ్వర్యంలో వారి విరాళాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కుల సంఘం నాయకులు ఏనుగుల కనకయ్య, పోలే మల్లయ్యలు మాట్లాడుతూ, దేవాలయ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విరాళం అందజేసిన ఏనుగుల గంగయ్య, పోలే కనకయ్యలకు కుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వారికి సన్మానం చేయడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాదు వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 135 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాత , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు లబ్ధి పొందిన లబ్ధిదారులు కేకే మహేందర్ రెడ్డి మరియు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ సుజాత మేడం , మండల ఫోరం అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దోమ్మటి నరసయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## అపార్ట్మెంట్ నివాసితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తా...



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4:

గాజులరామారం డివిజన్‌లోని శ్రీ బాలాజీ లేఅవుట్‌లో ఉన్న ప్రిస్టీన్ ప్లేస్ అపార్ట్‌మెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్‌లో బిజెపి నాయకులు,గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్‌లోని స్థానిక సమస్యలు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులపై నివాసితులతో చర్చించారు. నివాసితులు ప్రస్తావించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ శేషగిరి హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ఆహ్వానం అందించినందుకు, తనపై నమ్మకం ఉంచిన ప్రిస్టీన్ ప్లేస్ అపార్ట్‌మెంట్స్ కమిటీ సభ్యులకు కార్పొరేటర్ శేషగిరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావుల పృద్వి, పాపని కృష్ణ, మంజునాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రూ.15 లక్షల లంచండ ఏసీబీ వలలో జీహెచ్ఎంసీ ఎస్ఈ

తెలంగాణ పత్రిక, కూకట్ పల్లి, ఫిబ్రవరి 4:



ప్రభుత్వ కార్యాలయాల్లో వేళ్లూనుకున్న అవినీతికి మరో బలమైన ఉదాహరణ గా కూకట్పల్లి జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జీహెచ్ఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) చిన్నారెడ్డి ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.15 లక్షల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల క్లియరెన్స్ కోసం కాంట్రాక్టర్‌ను లంచం ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. లంచం డిమాండ్‌తో విసిగిపోయిన బాధిత కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించడంతో, అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. ముందస్తుగా ఏర్పాటు చేసిన ట్రాప్‌లో భాగంగా లంచం స్వీకరిస్తున్న సమయంలోనే ఎస్ఈని అదుపులోకి తీసుకుని నగదు స్వాధీనం చేసు కున్నారు. ఏసీబీ అధికారులు కార్యాలయంలో సుదీర్ఘంగా తనిఖీలు నిర్వహిస్తూ సంబంధిత పత్రాలు, ఫైళ్లను పరిశీలించారు. నిందితుడి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకుని, లంచం డిమాండ్‌కు సంబంధించిన ఆధారాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. ప్రజా సేవకులుగా వ్యవహరించాల్సిన అధికారులు లంచాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసుకు సంబంధించి మరిన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని, లంచం డిమాండ్‌లో ఇతరుల పాత్ర ఉందా అనే అంశంపై కూడా దర్యాప్తు చేపట్టినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి.

## జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య కామెంట్స్...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)04/02/26

కాంగ్రేస్ పార్టీ లైన్ కు కట్టుబడి నేను పనిచేస్తున్నాను. నేడు రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, దామోదర్ రాజ నర్సింహా, వాకిట శ్రీహరి, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ లను సైతం అవమానంచిని ఈ ప్రాంత నాయకులు. రాష్ట్ర మొత్తం ఒకేలా ఉంటే గద్వాల మాత్రం రాజకీయ వ్యభిచారం నడుస్తుందన్న సరితా. నాపై ఆశలు పెట్టుకొన్న అభ్యర్థులను నేను గెలిపించికొంటనాని హామీ ఇచ్చిన సరితా. బహుజన బిడ్డను అనగదొక్కడానికి కుయుక్తులు పన్నిన శక్తులపై రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేయనున్న సరితా. ఒక్కొక్కసారి మాట మార్చే ఎమ్మెల్యే ఎ పార్టీ నేటికీ తెలియని పరిస్థితి. త్వరలో తెలుస్తోంది ఎ పార్టీనీ కష్టకాలంలో ఎవరు కాపాడింద్రో రాష్ట్ర నాయకులకు తెలుసు. నాకు కాంగ్రేస్ పార్టీపై నమ్మకం ఉందని నేను కాంగ్రేస్ పార్టీ వీడే ప్రసక్తే లేదన్న సరితా. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పకడ్బందీగా నిర్వహించాలి

**– రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్..**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక



మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు, పోలింగ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల చట్టాలు మరియు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులు, ఎన్నికల వేళ నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు మరియు అనుమానితులను బైండోవర్ చేయాలని సూచించారు. రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు పోలీసు అధికారులకు మున్సిపల్ ఎన్నికల నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో చట్టాల అమలు, నిబంధనల పాటింపు ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలను వివరంగా వివరిస్తూ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలను డీజీపీ తెలియజేశారు. ఈసమీక్షా సమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, సీఐలు కృష్ణ, వీరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవి, ఆర్ఐలు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్ఐలు కిరణ్, రామ్మోహన్, వినితా రెడ్డి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలే సామాజిక న్యాయానికి మార్గదర్శకాలు





**– జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4

మహనీయులు ప్రతిపాదించిన ఆశయాలు, సిద్ధాంతాలే సామాజిక న్యాయం సాధించేందుకు మార్గదర్శకాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మ గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలకు జిల్లా అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో కీలకమని అన్నారు. కుల సర్వే నిర్వహణతో పాటు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సమాజంలోని వెనుకబడిన చివరి వ్యక్తికీ తగిన వనరులు, ప్రాతినిధ్యం ఆత్మగౌరవం కల్పించేందుకు దోహదపడతాయని తెలిపారు. సామాజిక న్యాయం సాధించాలంటే మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అందరి అభ్యున్నతే లక్ష్యంగా మహాత్మ గాంధీ కలలుగన్న "సర్వోదయం" భావన, అణగారిన వర్గాల విద్య, గౌరవం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ బోధించిన సామాజిక ప్రజాస్వామ్య విలువలు ప్రతి పౌరునికీ నిరంతర ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ విలువలను ఆచరణలోకి తీసుకువచ్చినప్పుడే సమానత్వం, న్యాయం సాకారమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, సిబ్బందితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. వివక్ష లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవిస్తామని, సమానత్వం, న్యాయం గౌరవం కోసం నిలబడతామని, ఏ రూపంలోనైనా అన్యాయాన్ని సమర్థించబోమని ప్రతిజ్ఞ చేశారు. దయ, సానుభూతితో సమాజంలోని ప్రతి ఒక్కరినీ చూడడంతో పాటు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తమ గళాన్ని వినిపిస్తామని తెలిపారు. రాజ్యాంగ సూత్రాలను పరిరక్షిస్తూ, న్యాయమైన, సామరస్యపూర్వకమైన సాధికారత కలిగిన తెలంగాణ రాష్ట్రం, భారతదేశ నిర్మాణానికి కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి అనంత రామకృష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎ. శ్రీనివాస్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, పౌరసరఫరాల శాఖ మేనేజర్ ఎస్. త్రినాథ్ బాబు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహణ

**– అడిషనల్ కలెక్టర్ మాధురి**

సంగారెడ్డి ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.




వివక్ష, అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని అడిషనల్ కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విశాలాక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సోషల్ జస్టిస్ డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**– వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు.**

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 04 ( తెలంగాణ పత్రిక )




సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుదటమైన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సోషల్ జస్టిస్ డే వేడుకలలో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూఫిబ్రవరి 4, 2024 నాడు తెలంగాణ ప్రభుత్వ కేబినెట్ కుల సర్వే నిర్వహణకు, ఎస్సి కుల వర్గికరణ కు అనుకూలంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో శాస్త్రీయం గా కుల సర్వే ప్రభుత్వం నిర్వహించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం క్యాబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఫిబ్రవరి 4వ తేదీ నాడు సోషల్ జస్టిస్ రోజుగా జరుపుకుంటామని అన్నారు. సోషల్ జస్టిస్ రోజు నాడు సమాజంలో రావాల్సిన సామాజిక మార్పుల పై చర్చిస్తామని, ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకొని భవిష్యత్తులో మరింత మెరుగ్గా సోషల్ జస్టిస్ డే నిర్వహిస్తామన్నారు. సోషల్ జస్టిస్ డే సందర్భంగా ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాలకు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. సమాజం లోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుదిట్టమైన కృషి చేయడానికి మరోసారి కంకణ బద్ధులై ముందుకు సాగేలా అధికార యంత్రాంగానికి సోషల్ జస్టిస్ వేడుకలు ప్రేరేపితం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు,అనంతరం జిల్లా అధికారులు తో కలిసి కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, కలెక్టరేట్ ఏవో బి. ప్రకాష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్ కాంగ్రెస్ రోడ్‌షోకు అడుగడుగునా బ్రహ్మరథం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4:

మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్‌మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ఇంచార్జి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన భారీ రోడ్‌షోలో కాంగ్రెస్ పార్టీ జెండాలతో వీధులు కిటకిటలాడాయి. ప్రజల నుంచి వెల్లువెత్తిన మద్దతు కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి వెనుకబడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు మేలు చేసే పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చాయని పేర్కొంటూ, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని అన్నారు. ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాదని, ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీకి ప్రజా వ్యతిరేక శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమని మంత్రి వ్యాఖ్యానించారు. అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని నిజమైన అభివృద్ధి పాలనకు నాంది పలకాలని కార్యకర్తలకు గట్టి పిలుపునిచ్చారు.

# రాహుల్ గాంధీ నీతులు. రేవంత్ రెడ్డి గోతులు.

- కాంగ్రెస్ పై ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఫైర్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4:

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనర్హత కేసు విచారణ సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలన ప్రజా వ్యతిరేక దిశలో సాగుతోందని, రాజ్యాంగ విలువలను పూర్తిగా తుంగలో తొక్కుతోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ ఢిల్లీలో రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని రాజ్యాంగాన్ని కాపాడతానని నీతులు చెబుతుంటాడు. కానీ తెలంగాణలో ఆయన పార్టీ ప్రభుత్వం మాత్రం రాజ్యాంగాన్ని కాలరాస్తూ వ్యవహరిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి చేయడం మానేసి గోతులు తవ్వడమే తన పాలనగా మార్చుకున్నాడని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు పాలన విధానం" అని మండిపడ్డారు. అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, అబద్ధాల పునాదిపై అధికారాన్ని చేపట్టి రెండేళ్లు పూర్తవుతున్నా, ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్నైనా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు, బుల్డోజర్ రాజకీయాలు, దమనకాండలతో పాలన సాగిస్తోందని విమర్శించారు. రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు అందరూ మోసపోయారని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రజలకు చూపించేందుకు ఒక్క పని కూడా లేకపోవడంతో ఈసారి ఏ దేవుడిపై ఒట్టు వేసి ప్రజలను నమ్మిస్తారో చూడాలని అన్నారు. ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పాలన తీరును అర్థం చేసుకున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో స్పీకర్ పూర్తిగా పక్షపాతంగా వ్యవహరిస్తూ ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తున్నారని కె.పి. వివేకానంద్ ఆరోపించారు. పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలపై రాజ్యాంగపరంగా అనర్హత తప్పదని స్పష్టం చేశారు. ఈ విషయంలో



న్యాయస్థానం తప్పకుండా న్యాయం చేస్తుందని, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజా తీర్పును అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటానికి బీఆర్ఎస్ పార్టీ న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగిస్తుందని కె.పి. వివేకానంద్ స్పష్టం చేశారు.

# ఇకనైనా బుద్ధిగా ఉండు పక్కింటి సంసారంలో చిచ్చు పెట్టడం మానుకో

- అభివృద్ధి అంటే పక్కింటి కీ కన్నం వేయడమా..?
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్ళల్లో కట్టే అడ్డం పెట్టడం మానుకో.
- ఎమ్మెల్యే సంజయ్ పై మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యాఖ్యలు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 4

జగిత్యాల జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడారు.జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపు పై ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు.ఇప్పటికైన ఏ పార్టీ లో ఉన్నారో తెలుసుకున్నారు సంతోషం.చట్ట సభలకు ఎన్నికైన వారు ఎవరైనా రాజ్యంగ విలువలకు కట్టుబడి ఉండాలి. మీ సంసారం చక్కబెట్టుకోకుండా మా సంసారంలో ఎందుకు చిచ్చు పెడుతున్నావు.20 నెలల్లో జగిత్యాల శాసన సభ నియోజక వర్గ అభివృద్ధికి చేసింది ఏమిటి చెప్పాలి.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విధాన పరమైన నిర్ణయం. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో జగిత్యాలలో ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి జిల్లా లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని కేసీఆర్ నిర్ణయించి ప్రతి జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారు.మధుయాష్కీ క్రిటికల్ కేర్ ఏర్పాటు చేయడం,ఇవన్నీ విధానపరమైన అభివృద్ధి.జగిత్యాలలో బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని నిధుల సేకరణ కోసం సామాజిక కార్యక్రమం నిర్వహించారు.శాసన మండలి సభ్యుడిగా గవర్నర్ అధ్యక్షుడిగా ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయించిన.గత ప్రభుత్వం తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెమెంట్ కార్పొరేషన్ మంజూరు చేసిన నిధులు ఖర్చు కాకుంటే, తిరిగి అవే నిధులు తాను తీసుకు వచ్చినట్లు చెప్పుకుంటున్నారు.గౌరీ శంకర్ ఇన్ఫ్రా కంపెనీ మొదటి కాల్ లో 3 శాతం అధికంగా కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. 14 శాతం ఎస్టిమేషన్ లో కలుపుతారు 17 శాతం నేరుగా లాభం పొందుతున్నారు.దాని వెనక ఇంకా ఎంత లాభం ఉందో. పక్కింటికీ కన్నం వేయటం, బిల్లుల కోసం తాపత్రయం ఇదేనా మీ అభివృద్ధి.ముఖ్యమంత్రి తో కలిసి పని చేస్తున్న అని చెపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మ ఆదర్శ పాఠశాల 10 కోట్లు, స్పెషల్ డెవలప్మెంట్ 10 కోట్లు, ఉపాధి హామీ నిధులు 10 కోట్లు మూడు నెలల్లో ముప్పై కోట్లు ఖర్చు చేసినం.బీసీ మహిళలకు కేటాయించిన ఛైర్పర్సన్ కు



కేటాయించిన సీటు చట్టంలోని లొసుగులు ఆసరగా చేసుకొని, హక్కులు కాజేశారు.బలహీన వర్గాల పట్ల ఉన్న అభిమానం ఇదేనా.ఎమ్మెల్యేగా గెలవలేకపోయినా నా వంతు బాధ్యతగా బలహీన వర్గాల హక్కులు కాపాడిన. చట్టంలోని లొసుగులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బలహీన వర్గాలకు కేటాయించిన సీటు వారికే దక్కేలా కృషి చేసిన.ఊరూరా త్రాగు నీటి బావులు తవ్వించిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో 25 కోట్లు కేటాయింపజేసి,జగిత్యాల ప్రజల దాహార్తి తీర్చేలా ఫిల్టర్ బెడ్ నిర్మాణం తోపాటు ఇంటింటికి నల్లా కనెక్షన్ అందజేయడంతో నేటికి నిరంతరం నీరు సరఫరా జరుగుతోంది. ప్రతి నిరుపేదకు తోడుగా నిలిచేలా ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధముగా జగిత్యాలలో అంగడి చిట్టి రద్దు చేయించిన.గత మున్సిపాలిటీలో 16 మంది కమిషనర్లు బదిలీ,అవినీతి ఆరోపణలతో, అప్రతిష్ట పలు కావడం మీ పాలనకు నిదర్శనం.20 నెలలుగా యావర్ రోడ్డు ఎందుకు విస్తరణ చేయలేకపోయారు ? చెప్పాలి. జగిత్యాల బై పాస్ రోడ్డు మరమతు కోసం 14 కోట్ల అంచనా కోసం ప్రతిపాదనలు చేసిన.పదేళ్లు పోరాటం చేసిన కార్యకర్తలను అందరినీ పక్కకు నెట్టి అధికారం చెలాయిస్తున్నది మీరేగా.ప్రజలు అంతా గమనిస్తున్నారు. ప్రజలు మార్పు కోరేందుకు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్ళల్ల కట్టే అడ్డం పెట్టడం మానుకో.నా కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెట్టవద్దు.ఇకనైనా పక్కింటికి కన్నం వేసే బుద్ధి మానుకోవాలి అని జీవన్ రెడ్డి హితవు పలికారు.

# వడ్డేపల్లి మున్సిపాలిటీ ప్రజల సంక్షేమమే వడ్డేపల్లి శీనన్న లక్ష్యం

- సింహం గుర్తుకు ఓటు వేద్దాం, వడ్డేపల్లి శీనన్న వర్గాన్ని గెలిపించుకుందాం
- వడ్డేపల్లి శీనన్న వర్గాన్ని గెలిపించే బాధ్యత మీది, వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత మాది.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)04/02/26

వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ వార్డు లో మాజీ జడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు గారు మరియు వడ్డేపల్లి లక్ష్మారెడ్డి గారి తనయుడు 5వ వార్డు అభ్యర్థి నాయకి యుగంధర్ రెడ్డి గారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల ఇంటికి వెళ్లి, వారి సమస్యలు విని, అభివృద్ధి ప్రణాళికలు వివరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి ఓటు వేయండి, మార్పు తీసుకురావాలని తెలిపారు. రోడ్లు, నీటి సరఫరా, ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలతో వడ్డేపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి ప్రదంగా మలుస్తాము అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి శ్రీనన్న అభిమానులు, యువకులు మరియు 5వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా

- 18వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో
- దేవోజు తిరుమల సదానందం



నర్సంపేట ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

18వ వార్డు ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాం :- మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం & దేవోజు హేమంత్ తమరు అందరికీ చేయు మనవి ఏమనగా.బుధవారం రోజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాం..

రాజీనామాకు గల కారణాలు..

గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీకి నిరంతర సేవలను అందించడం జరిగింది.పార్టీ ఏ పిలుపునిచ్చిన ఆ పిలుపు మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై నిరంతరం కృషి చేశాము. పార్టీకి & ప్రజలకు చేసిన మా సేవను గుర్తించకుండా మాజీ ఎమ్మెల్యే పైసలకు అమ్ముడు పోయి..కోటాను కోటీశ్వరుడుకు టికెట్ అమ్ముకోవడం జరిగింది..గతంలో శాసనసభ ఎన్నికల సమయంలో దొమ్మటి సంతోష్ అతని అనుచరులు మా మీద దాడి చేసిన కానీ మాజీ ఎమ్మెల్యే ఒక మహిళా కౌన్సిలర్ మీద ఏ విధంగా దాడి చేస్తారంటూ వారి మీద చర్యలు కూడా తీసుకోలేదు. పార్టీ కోసం నిరంతర సేవ చేసిన మమల్ని ..పార్టీ ఈరోజు ఉరివేసి.. నడి బజార్లో కూర్చోబెట్టి.కావున బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ..18వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా గౌను గుర్తు మీద ముందుకు రావడం జరుగుతుంది. కావున ప్రజలందరూ మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాము

## 12వ వార్డు గడపగడప ప్రచారంలో గుండపనేని పద్మ నాగేశ్వరరావు.



కోదాడ : ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక)

కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు ప్రచారం లో దూసుకెళు తున్నారు. ప్రచారం లో భాగంగా వినూత్న రీతిలో ఇంటింటికీ బొట్టు ఓటు అభ్యర్థించారు. ఓటు వేయండి గెలిపించండి.ఓటు మీది అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తున్నా అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ ల సహకారం తో కోదాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అన్నారు అభివృద్ధిని ఆదరించి కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు.స్థానిక నాయకులు కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపు కు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి వీరారెడ్డి, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, చందా నిర్మల, తాడేపల్లి గోవిందరావు, వడ్డెం పూడి కృష్ణ, ఆవుల వెంకటేశ్వరరావు, ఆవుల బాబు, మొక్కపాటి సైదులు, వెంకటేశ్వర్లు కార్యకర్తలు కాలనీ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## "అహంకారానికి అభిమానానికి మధ్య పోటీ కాదు నిజాయితీకి నమ్మకానికి మధ్యే విజయం."

- 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పిల్లోడి భవాని విశ్వనాథం



సదాశివపేట, ఫిబ్రవరి 4, (తెలంగాణ పత్రిక)

వార్డును సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించేందుకు మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నాను. మాటలకంటే చేతలకు ప్రాధాన్యతనిస్తూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా బాధ్యత తీసుకుంటానని భవాని విశ్వనాథం అన్నారు. రాజకీయ అనుభవం కలిగిన కుటుంబంలో నుండి వచ్చిన వ్యక్తిని, అన్ని విధాల అండగా ఉంటాను. అధికార పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి అఖండ మెజారీతో గెలిపించాలని వార్డులో విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ ఇంచార్జి విజయభాస్కర్ రెడ్డి, మామిడి రాజు, బొంతపల్లి శ్రీనివాస్, నాగరాజు, అనిల్, యాదగిరి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం. గట్ల కోటేశ్వరరావు



కోదాడ: ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక)

మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకుడిగా కృషి చేస్తానని ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గట్ల కోటేశ్వరరావు అన్నారు బుధవారం విజయ గణపతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వార్డులోని అనేక సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నాయకత్వంలో వార్డులో ఉన్న విద్యుత్తు పెద్ద లైన్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహాయ సహకారాలతో తొలగించినమని అలాగే డ్రైనేజీ వ్యవస్థ అనేక సమస్యలు పరిష్కరించామని తెలిపారు వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు మున్సిపల్ అధికారుల పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు 24వ వార్డ్‌లో ఉన్న అనేక మౌలిక సదుపాయాల ను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దు తామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జ్ పైడిమల్లి సత్తిబాబు ,గట్ల శ్రీనివాసరావు గట్ల నరసింహారావు, సింగ్ వెంకన్న, గట్ల దేవిక, గట్ల అనురాధ ,ఎద్దు రాణి ,సింగ్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదో వార్డులో బిఆర్ఎస్ ప్రచారానికి విశేష స్పందన

– 'ప్రతి ఇంటి సమస్య నా బాధ్యత' కొత్తగొల్ల సోమశేఖర్



సదాశివపేట, ఫిబ్రవరి 4, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొత్తగొల్ల సోమశేఖర్ ఇంటింటి ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రతి గల్లీ, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కొత్తగొల్ల సోమశేఖర్, తాను ఇదే గల్లిలో పెరిగిన వ్యక్తినని, ఎనిమిదో వార్డులోని ప్రతి కుటుంబం తనకు సుపరిచితమేనని అన్నారు. వార్డులోని ప్రతి సమస్యపై పూర్తి అవగాహన ఉందని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వృథా చేయకుండా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి సహకారంతో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల మధ్యే ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటూ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎనిమిదో వార్డు ఓటర్లను పేరుపేరునా నమస్కరిస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వార్డు ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

## అంగన్వాడి విద్యార్థులకు బాలామృతం, గుడ్లు పంపిణీ

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)ఫిబ్రవరి 04




కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో అంగన్వాడి కేంద్రాల వద్ద చిన్నారులకు బాలామృతం,గుడ్లు, బ్యాగులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే బాలామృతం చిన్నారులకు వరం లాంటిదని,ఇందులో ఆనేక పోషకాలు ఉంటాయని, పుట్టిన బిడ్డ నుంచి మూడేండ్ల లోపు చిన్నారులకు బాలామృతం చిన్నారులకు ప్రతిరోజూ వంద గ్రాముల బాలమృతం తినిపించాలని, ఆకలి మందగించడం, ఎదుగుదల లేకపోవడం, అజీర్ణం వంటి సమస్యలు ఉంటే టీచర్లు గమనించాలి. ప్రతినెలా మొదటి తేదీన పిల్లల బరువు, ఎత్తును సేకరించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బండపల్లి రమేష్, ఉప సర్పంచ్ మొహమ్మద్ నిజామోద్దీన్, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్,సుమంత రాజశేఖర్, సందడి పర్వత్ రెడ్డి, మొహమ్మద్ సికిందర్,అక్షయ విశ్వేశ్వర్, యాదయ్య, మేకల బాలరాజు,స్వాతి బాలరాజు, అనురాధ జంగయ్య గౌడ్, అంగన్వాడి టీచర్ కళ్యాణం రమ్య,నామాని సైదమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ కాంగ్రెస్‌లో అంతర్గత గందరగోళం అధిష్టానం అప్రమత్తం కావాల్సిన సమయం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజల్లో బలమైన ప్రత్యామ్నాయంగా నిలవాల్సిన పార్టీ, కొన్ని స్థానిక పరిణామాల కారణంగా విమర్శలను ఎదుర్కొంటోంది. ఎన్నికల సమయంలో ఐక్యతగా ముందుకు సాగాల్సిన వేళ, కొందరు అభ్యర్థుల వైఖరి పార్టీ శ్రేణుల్లోనే అసంతృప్తిని పెంచుతున్నట్లు కనిపిస్తోంది. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో 12వ వార్డు నుంచి గడ్డం శ్రీశైలం, 14వ వార్డు నుంచి గడ్డం బాలామణి దంపతులకు బీ–ఫాంలు కేటాయించడం మొదటి నుంచే ఆశావాహుల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఒకే కుటుంబానికి రెండు టికెట్లు ఇవ్వడం వల్ల ఏళ్ల తరబడి పార్టీ కోసం శ్రమించిన నేతలు, కార్యకర్తలు పక్కనబడ్డామన్న భావన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్న విమర్శలు కూడా కాంగ్రెస్ శ్రేణుల్లోనే వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఎన్నికలు పూర్తికాకముందే, పార్టీ అధికారికంగా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోయినా, కొందరు తామే చైర్మన్ అభ్యర్థులమంటూ పాంఫ్లెట్లు ముద్రించడం, ప్రచారం చేయడం పార్టీ వర్గాల్లో మరింత గందరగోళాన్ని సృష్టిస్తోంది. తాజాగా గడ్డం శ్రీశైలం స్వయంగా గడ్డం బాలామణినే చైర్మన్ అభ్యర్థిగా ప్రకటిస్తూ ప్రచారం నిర్వహించడం కాంగ్రెస్ శ్రేణులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇది పూర్తిగా పార్టీ నిర్ణయానికి విరుద్ధమని, ముందస్తు ప్రకటనలతో కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. జిల్లా ఇంచార్జిని లెక్కచేయకపోవడం, జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోకపోవడం పార్టీ వ్యవస్థను అవమానించడమేనని కాంగ్రెస్ వర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి. పార్టీ క్రమశిక్షణకు భిన్నంగా వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం సంస్థాగత బలాన్ని దెబ్బతీస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. ఒకవైపు అంతర్గత అసంతృప్తి పెరుగుతుండగా, మరోవైపు ప్రత్యర్థి పార్టీలకు విమర్శలకు అవకాశం లభిస్తోంది. ఇంకా గెలవక ముందే ఈ పరిస్థితి ఉంటే, గెలిచిన తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పార్టీ అనేది వ్యక్తులకంటే పెద్దది. వ్యక్తిగత ఆశయాలకంటే సంస్థ ప్రయోజనమే ముఖ్యమని కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికైనా అధిష్టానం సమయానికి జోక్యం చేసుకుని పరిస్థితిని




సమీక్షించి, అందరికీ సమాన న్యాయం జరిగేలా సమన్వయం చేస్తేనే ఇస్నాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ బలమైన స్థానం సంపాదించగలదనివారు అభిప్రాయ పడుతున్నారు. లేకపోతే చిన్నచిన్న విభేదాలే పెద్ద రాజకీయ నష్టానికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## నా ఆరాటం పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే

– విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

– యావర్ రోడ్డు వెడల్పు కు కట్టుబడి ఉన్నా.ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 4

ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నా. నియోజకవర్గం లో గత ప్రభుత్వం లో 2023 డిసెంబర్ 7 కన్నా ముందు మొదలు పెట్టి తర్వాత పూర్తి చేసిన పనులకు పెండింగ్ బకాయిలు ప్రజా ప్రతినిధులు , కాంట్రాక్టర్ లకు చెల్లించడం జరిగింది.1 కోటి తో ఎల్ఎల్ గార్డెన్ దగ్గర చేపట్టిన పనులకు సీనియర్ నాయకులు అడ్డం పడ్డారు,కోర్టు కేసు వేశారు.సొంత లాభం కాదు పట్టణ అభివృద్ధి కోసం పని చేసి,అందరి పెండింగ్ బకాయిలు అందేలా చొరవ తీసుకున్నా.ముఖ్యమంత్రి చొరవతో 62.5 కోట్ల యుఐడిఎఫ్ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నిధులు జగిత్యాల పట్టణానికి తీసుకురావడం జరిగింది.హరిని ఎంటర్ ప్రైజెస్ 7 కోట్ల 3 లక్షలు సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు టెండర్ వేశారు వారు జీవన్ రెడ్డి అనుచరులు అని అందరికీ తెలుసు.కానీ పట్టణ అభివృద్ధి నాకు ముఖ్యం కాంట్రాక్టర్ ల గురించి ఆలోచన అవసరం లేదు. కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తూ గత ప్రభుత్వాన్ని ఎన్నడు విమర్శించలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పనిచేసి 235 కోట్ల ఆసుపత్రి జగిత్యాల కు మంజూరు చేయటం జరిగింది.పక్క జిల్లాలకు నూతన ఆసుపత్రి వచ్చిందా అని ప్రశ్నించారు. ? మెడికల్ కాలేజీ కి 41 కోట్ల పెండింగ్ బకాయి నిధులు మంజూరు చేయగా నేడు త్వరిత గతిన పనులు జరుగుతున్నాయి. మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల తో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగం.ప్రజల ప్రేమ తో నా గెలుపు సాధ్యం అయింది.200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయింది,నీటి పారుదల శాఖ మంత్రి వద్ద స్థలం విషయం లో పెండింగ్ లో ఉంది.ముఖ్యమంత్రి 5 కోట్ల ఎస్డిఎఫ్ నిధులు మంజూరు చేయటం జరిగింది.ప్రభుత్వంలో కలిసి పని చేయని నియోజకవర్గాల కు మంజూరు కాలేదనీ, జగిత్యాల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. యావర్ రోడ్డు విస్తరణ విషయంలో పెట్రోల్ బంక్ విషయంలో నాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. యావర్ రోడ్డు, ధర్మపురి రోడ్డులో రెసిడెన్షియల్ జోన్ లకు, కమర్షియల్ నిర్మాణాలు అనుమతులు ఎవరి హయంలో ఇచ్చారో ప్రజలకు







తెలుసు.2021 లో యావర్ రోడ్డును 100 ఫీట్ ల రోడ్డు గా చేసి జోన్ల మార్పు చేయటం జరిగింది.ప్రజా ప్రతినిధులు భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేయాలి. యావర్ రోడ్డు లో ప్రభుత్వ స్థలాలు 100 ఫీట్లు వెడల్పు చేయటం జరిగింది.యావర్ రోడ్డు వెడల్పు కు కట్టుబడి ఉన్నా,ముఖ్యమంత్రి హామీ కూడా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యం అని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.నేను బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని, ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నా అన్నారు.ముఖ్యమంత్రిని నిధుల కోసం కలిస్తే బిఅర్ఎస్ పార్టీ వాళ్ళు నానా హైరానా చేసి నా ఇల్లు హాస్పిటల్ పై దాడి చేశారు కనీసం వివరణ కూడా కోరలేదు.అనర్హత కు స్పీకర్ దగ్గర పిటిషన్ వేశారు అన్నారు. బిఅర్ఎస్ పార్టీ కి మొన్నటి వరకు నెలకు 5వేల పార్టీ ఫండ్ కూడా ఇచ్చాను.నన్ను ఎన్ని విమర్శించిన,రాష్ట్ర బిఅర్ఎస్ అధిష్టానాన్ని ఎన్నడూ విమర్శించలేదు. జగిత్యాల ప్రజల సంక్షేమం అభివృద్ధి నాకు ముఖ్యం.నా ఆరాటం పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే.ప్రభుత్వం తో కలిసి పనిచేస్తా.మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం తో కలిసి పని చేసే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా అన్నారు.

## నర్సంపేట మున్సిపల్ పై బిఆర్ఎస్ జండా ఎగరవేస్తాం

– మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రీసార్ట్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ నన్నపనేని నరేందర్. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డుల్లో 30 బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుంది. నర్సంపేట మున్సిపల్ పై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం. అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షాలను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాబోయే రోజుల్లో అధికార పార్టీ నాయకులకు ఓటు తో ప్రజలు తగిన బుద్ధి చెప్తారు.అవినీతి గుండా రాజకీయం బొందపెట్టడానికి, అసైన్డ్ భూములను కబ్జాలకు కాకుండా ఉండాలంటే బిఆర్ఎస్ రావాలని కోరుతున్నారు. వ్యాపార వాణిజ్య,విద్యార్థి,యువత,ఇంటిలిజెన్స్,సీఎం సర్వేలో బిఆర్ఎస్ కు అనుకూలంగా ఉందని తేలింది, వరికి ఇచ్చే బోనస్ ముంచింది అని ప్రజలు తెలుపుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 30వేల ఇండ్లు ప్రకటించారు ఇప్పుడు 10వేల ఇండ్లు ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారు. రౌడీయిజాన్ని అంతం చేయాలంటే బిఆర్ఎస్ గెలిపించాలి. నేను తెచ్చిన 42 కోట్ల నిధులతో కాంట్రాక్టర్ అవతారం ఎత్తి ప్రస్తుతం నర్సంపేటలో రోడ్లు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లాలో ముందుండి నడిపించిన వ్యక్తినీ.. నాపై మాట్లాడిన వారు.. నర్సంపేటను ఎలా బాగు చేస్తారు. అన్ని కులాల ఆత్మగౌరవ భవనాలను ఎందుకు పూర్తి చేస్తలేరు. ప్రజల సమస్యల తీర్చేందుకే మున్సిపల్ ఎన్నికలు..57 రకాల రోగ నిర్ధారణ కేంద్రాలు,అన్ని విధాలుగా నర్సంపేటలో క్రైం రేటు పెరిగిపోతున్నది.నాపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులు కేసులు పెడితే నేటికీ కేసు ఫైల్ చేయలేదు.ఇక పట్టణ ప్రజలకు రక్షణ ఉంటుందా..వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ. మేనిఫెస్టోతో ఎన్నికల్లో పోతారు.కాంగ్రెస్ పార్టీ చెప్పిన 420 హామీలు నెరవేర్చకుండా హామీలు తుంగలో తొక్కారు.వరంగల్ జిల్లాలో హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ నర్సంపేటలోనే. కాంట్రాక్టు అవతారంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..చేసిన పనులకు క్వాలిటీ కంట్రోల్ ద్వారా పరిశీలన చేయిస్తాం.కేసీఆర్ ప్రభుత్వంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో నర్సంపేట అభివృద్ధి జరిగింది.వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే ప్రజలు సమహరించాలి.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజక వర్గ కో ఆర్డినేటర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భిక్కనూరు మండల అధికారుల చేతుల మీదుగా“తెలంగాణ పత్రిక“ క్యాలండర్ ఆవిష్కరణ

భిక్కనూరు ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



మండల కేంద్రంలో బుధవారం నాడు తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను స్థానిక ప్రముఖులు మరియు మండల అధికారులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ఎస్ఐ ఆంజనేయులు, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సంతోషి, పి,హెచ్,సి డాక్టర్ దివ్య ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలండర్‌ను విడుదల చేశారు.

ప్రజల పక్షాన తెలంగాణ పత్రిక

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,అతి తక్కువ కాలంలోనే తెలంగాణ పత్రిక విశేష ప్రజాదరణ పొందడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో ఈ పత్రిక తనదైన ముద్ర వేసుకుందని వారు ప్రశంసించారు. ఎల్లప్పుడూ నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ,ప్రజల నమ్మకాన్ని కాపాడుకోవాలని కోరారు. సామాన్యుల సమస్యలను వెలుగులోకి తెస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజా పక్షాన పోరాడుతూ,వాస్తవాలను ప్రజలకు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో “తెలంగాణ పత్రిక“ప్రతినిధి బత్తుల బిక్షపతి ముదిరాజ్ ,పత్రిక ప్రతినిధులు నాగన్నగారి కళ్యాణ్ ,బోడపుంటి శ్రీధర్,మండల సిబ్బంది పాల్గొన్నారు.తమ పత్రికపై నమ్మకం ఉంచిన అధికారులకు మరియు పాఠకులకు “తెలంగాణ పత్రిక “యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది.

# గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే సీఎం కప్ లక్ష్యం






– పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాల స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా సీఎం కప్ క్రీడోత్సవాలను నిర్వహిస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించిన సీఎం కప్ 202526 పటాన్‌చెరు నియోజకవర్గ స్థాయి క్రీడలను ఆయన క్రీడాజ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, క్రీడాకారుల అభ్యున్నతికి సహకారం అందిస్తున్నానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో క్రీడా మైదానాల ఏర్పాటుతో పాటు, మైత్రి మైదానం వేదికగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడా విభాగాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. మండల స్థాయి క్రీడల్లో ఎంపికైన సుమారు 400 మంది విద్యార్థులు నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు సీఐ వినాయక రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు నాయక్, రాములు, సుధాకర్, విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం

– తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ.

ఏటూరునాగారం(మేడారం) ఐటిడిఎ ఫిబ్రవరి 04 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం తిరుగువారం సందర్భంగా వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహంతో కోలాహలంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొదట గా జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు బంగారం,ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ కొనసాగుతున్నా తరుణం లో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్ధాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నేపల్లి ఆలయం లో శుద్ధి కార్యక్రమం నిర్వహించి వన దేవతలకు దీప దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి,పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరుస్తారు.

# రూ.40.70 కోట్ల అభివృద్ధి పనులకు ఘన ప్రారంభం





పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

రామచంద్రాపురం డివిజన్‌లో మొత్తం రూ.40.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం డివిజన్ పరిధిలో చేపట్టనున్న ముఖ్య అభివృద్ధి పనులు ఇవి: రామచంద్రాపురం శ్రీనివాస్ నగర్ కాలనీలో సోమేశ్వర ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రామచంద్రాపురంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, డివిజన్ అభివృద్ధి కోసం నూతన మంజూరు పనులు, శ్రీనివాస్ నగర్‌లో గాంధీ బాలవిహార్ పార్క్ అభివృద్ధి, ఓల్డ్ రామచంద్రాపురంలో మీట్ మార్కెట్ నిర్మాణం, రాయసముద్రం చెరువు సుందరీకరణ (హెచ్ఎండిఏ), రాయసముద్రం చెరువులో మురికి నీటి మళ్లింపు పనులు, రామచంద్రారెడ్డి నగర్‌లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాకతీయ నగర్ కాలనీలో థీమ్ పార్క్ (హెచ్ఎండిఏ), కాకతీయ నగర్ కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, రామచంద్రాపురం డివిజన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. చేపట్టిన పనులు నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# నీట్ ఎగ్జామ్‌కు అవసరమైన సర్టిఫికెట్లు అందజేయాలని ఎమ్మార్వో కు వినతి పత్రం

– బిజెపి మాజీ డివిజన్ అధ్యక్షుడు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

ఉప్పల్ బిజెపి మాజీ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ మండల తాసిల్దార్ పూల్ సింగ్ చౌహాన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రానున్న నీట్ ఎగ్జామ్ దృశ్య విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని వారికి సహకాలం లో కావాల్సిన సర్టిఫికెట్లు అయినా కుల దృవీకరణ ఆదాయదృవీ కరణ గ్యాప్ సర్టిఫికెట్ లు ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రత్యేక శ్రద్ధతో జారీ చేయాలని అలాగే ప్రభుత్వ పింఛన్లు అయినా ఆసరా వితంతు పింఛన్లకు కావాల్సిన సర్టిఫికెట్లను కూడా అర్హులైన వారికి వీలైనంత తొందరగా అవసరమైతే ప్రత్యేక కౌంటర్ పెట్టైనా సరే ఇవ్వాలని కోరడం జరిగింది ఇట్టి విషయాలపై స్పందించిన ఉప్పల్ మండల్ తాసిల్దార్ పూల్ సింగ్ చౌహాన్ తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని తొందరగా వారికి సర్టిఫికెట్ జారీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వర్కల రాజేందర్ గౌడ్ సింగారం కార్తీక్ బోరంపేట మురళీకృష్ణ ముదిరాజ్ ఉప్పు శంకర్ గుప్తా సిదర్ల జాన్ గోరిగే శ్రీకాంత్ ఈదులకంటి నవీన్ గౌడ్ జన్ని వెంకటేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల డివిజన్‌లో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లపు సురేందర్, పర్యటన



శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 04,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్, నల్లగండ్ల పరిధిలోని నేతాజీ నగర్ మరియు గుల్మొహర్ పార్క్, గోపనపల్లి తండా ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై, వారి కాలనీల్లో ఎదురవుతున్న వివిధ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీల్లో రోడ్ల దుస్థితి, మౌలిక వసతుల లేమి, రేషన్ సదుపాయాల్లో ఇబ్బందులు, తాగునీటి సమస్య, పెన్షన్లకు సంబంధించిన అంశాలపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన పల్లపు సురేందర్, ఈ సమస్యలన్నింటినీ సంబంధిత అధికారుల దృష్టికి,తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గోపనపల్లి తండా కాలనీ వాసులు సురేందర్, చేసిన మేలును గుర్తుకు చేశారు. సురేందర్, సొంత ఖర్చు తో రోడ్డు వేయించారు అని కాలనీ వాసులు హర్షం వ్యక్తంచేశారు. ప్రజల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని, నల్లగండ్ల డివిజన్‌లోని ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# బండారి లక్ష్మారెడ్డి ని అశ్వస్త కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించిన అన్న బాలకృష్ణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

ఉప్పల్ న్యూ భరత్ నగర్ కాలనీలో 12-2- 2026 గురువారం రోజున అన్న బాలకృష్ణ కవితల ఆధ్వర్యంలో మైసమ్మ దేవాలయంలో నిర్వహించనున్న అశ్వస్త నింబవృక్ష కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్పురి నివాసంలో కలిసి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మేడిపల్లి నవీన్ చారి రోశయ్య మధు పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ భూమిని కాపాడాలని తహసీల్దార్ కు వినతి

-బీజేపీ నాయకుల డిమాండ్



ముధోల్:04ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ప్రభుత్వ భూములను భూ కబ్జాలకు గురికాకుండా చూడాలని బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీలత కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 260 సర్వే నెంబర్లలో యూపీఎస్ పాఠశాల వద్ద అక్రమంగా కొందరు వ్యక్తులు షెడ్డును నిర్మించారన్నారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పక్కన గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్ట రీతిలో కొందరు వ్యక్తులు మొరం తవ్వకాలు చేస్తు, ప్రభుత్వ భూమిని కబ్జాకు గురిచేస్తున్నార న్నారు. పాఠశాల ముందు వేసిన షెడ్డు, అక్రమంగా భూకబ్జాను తక్షణమే ఆపివేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ నాయకులు ధర్మపురి శ్రీనివాస్,సప్పటోళ్ళ పోతన్న, అనిల్, బాలు, రవి తోపాటు తదితరులున్నారు.

## శివరాత్రిని ఘనంగా నిర్వహించుకుందాం..

– ఏసర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



తెలంగాణ పత్రిక ( ఫిబ్రవరి 4)

కొడకండ్ల :ఈనెల 15 న శివరాత్రి పర్వదినం సందర్భంగా కొడకండ్ల గ్రామంలోని పురాతన శివాలయంలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా చేయడం, తాగు నీరు , కళ్యాణ వేదిక ముస్తాబు వంటి సౌకర్యాలను , స్థానిక డైనమిక్ ఎంఎల్ఏ యశస్విని రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం నూతనంగా ఆలయం ముందు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించనున్న రేకుల షెడ్ నిర్మాణ పనులను ఉపసర్పంచ్ షన్నతో కలిసి ఆమె భూమి పూజ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు అందె అరుణ కుమార్, కోట రాజు, మార్గం వంశీ కృష్ణ,ఆలయ ప్రధాన అర్చకులు నాగ దక్షిణ మూర్తి, భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనమే లక్ష్యంగా నర్సరీ పనులు ప్రారంభం..



తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 4):

మండల కేంద్రంలో నర్సరీ పనులను స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ఎంపిడివోతో కలిసి ప్రారంభించారు. ఈ సీజన్లో గ్రామంలో 13000 వేల మొక్కలను నాటాలని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. అనవసరమైన పిచ్చి చెట్లు కాకుండా ప్రజలకు ఉపయోగ పడే పండ్లు, పూల మొక్కలను ఎక్కువ నాటించే చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్స్ కు సూచించారు. గ్రామాన్ని అందంగా మొక్కలతో అభివృద్ధి చేయాలన్నారు. పచ్చని మొక్కలు వాతావరణ పరిస్థితులను ఆహ్లాదకరంగా మార్చుకోవడనకి దోహద పడతాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కోట రాజు, అందె రాజు, వంశీ, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, ఈజీఎస్ కూలీలు పాల్గొన్నారు.

## ఆరో వార్డులో దూసుకుపోతున్న డాక్టర్ కోడి శ్రీనివాస్

– 6వ వార్డు డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 4 ఫిబ్రవరి



చండూరు మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన సీనియర్ నాయకుడు, డాక్టర్ కోడి శ్రీనివాసులు 6 వ వార్డు అభ్యర్థి కాంగ్రెస్ చేయి గుర్తుకు సింబల్ పై పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు సిపిఐ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను తెలిపారు వార్డులో త్రిముక పోరు గా మారింది, బిజెపి అభ్యర్థి గణ విజయానికి యువతలో బలమైన నాయకుడుగా, కాలనీ వాసులతో సంబంధాలు కలిగి ఉండడం, తన సామాజిక వర్గ బలం తనకు అండగా ఉండడం, స్థానికుడిగా కాలనీ సమస్యలు తెలిసి ఉండడం, గత కొంతకాలం నుంచి కాలనీ వాసులకు సహాయ సహకారాలు అందించడం తనకు కలిసొచ్చే అంశం. కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

– పదో తరగతి టాపర్లకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నగదు పారితోషకం

నల్లబెల్లి ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి : ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంత ప్రజలను ఆర్థిక నష్టపోకుండా ఉండాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డివిజన్ మేనేజర్ వరప్రసాద్ అన్నారు . బుధవారం నల్లబెల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చదువుకో తెలంగాణ అనే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు చదువులో ముందుండాలని సూచించారు . ఈ సందర్భంగా డిఎం వర ప్రసాదు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతిభవంతులైన విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నగదు పంపిణీ చేపట్టినట్లు చెప్పారు . రాష్ట్రస్థాయిలో టాపర్ గా వచ్చిన విద్యార్థికి 5 లక్షలు , రెండో స్థానం విద్యార్థికి 3 లక్షల రూపాయల తో పాటు ప్రతి జిల్లా స్థాయి మొదటి స్థానం విద్యార్థులకు 2 రెండు లక్షల చొప్పున,119 నియోజకవర్గస్థాయి విద్యార్థులకు లక్ష రూపాయలు , రాష్ట్రంలోని 6 29 మండల స్థాయిలో ప్రథమ టాపర్లకు పదివేల చొప్పున నగదును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అందిస్తున్నా అన్నారు . ఈ కార్యక్రమంలో నల్లబెల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత , కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి ఏ . సునీత నందిగామ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తోపాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల రాజు , నల్లబెల్లి డివో పి . శ్రీను , బీడీఈ చరణ్ రాజ్, విజయ్ రెడ్డి లు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 12 నా జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి






– కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు

నర్సంపేట ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈరోజు అఖిలపక్ష కార్మిక సంఘాలైన బి ఆర్ టి యు, ఏ ఐ టి యు సి, ఐఎఫ్ టియు , మాస్ లైన్ ఐ ఎఫ్ టి యు సంఘం ల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మరియు కమిటీ కార్యదర్శి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సింగరకొండ మాధవ శంకర్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు హమలీ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ. ఏ ఐ టి యు సి సివిల్ సప్లై రాష్ట్ర నాయకులు గుంపెల్లి మునీశ్వర్ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో ఉన్న బడా కార్పోరేట్ శక్తులు దోపిడీ చేసుకోవడానికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని సాకుతో కేంద్ర ప్రభుత్వంతో నిలకతుఅయి కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని కార్మిక వర్గం ఒకటై ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరమండ్ల రవి రాములు జనార్ధన్ ప్రసాద్ మల్లయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ పేరుతో కుల సంఘ భవనం? మందుములలో ఉద్రిక్తత

– మేయర్ సమక్షంలోనే గ్రామ పెద్దల పై దాడి

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మందుముల గ్రామంలోని ప్రాచీన హనుమాన్ దేవాలయ భూ వివాదం తీవ్రతరంగా మారింది. ఆలయానికి చెందిన భూమిని అక్రమంగా వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ మేయర్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన గ్రామస్తులపై కొందరు యువకులు భౌతిక దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపుతోంది. గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయానికి సుమారు 4,200 గజాల భూమి ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే ఈ భూమిలో కమ్యూనిటీ హాల్ పేరుతో జిహెచ్ఎంసీ నుంచి 22 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి, కుల సంఘ భవనం నిర్మిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన నిమిత్తం గ్రామానికి వచ్చిన మేయర్‌ను గ్రామ పెద్దలు, అన్ని కులాలకు చెందిన ప్రజలు కలిసి కలిశారు. ఈ సందర్భంగా మేయర్‌తో మాట్లాడుతున్న సమయంలో ఒక వర్గానికి చెందిన కొందరు యువకులు గ్రామ పెద్దల కాలర్లు పట్టుకుని దుర్భాషలాడుతూ దాడికి దిగినట్లు బాధితులు తెలిపారు. మేయర్‌ను తప్పుదోవ పట్టించి కమ్యూనిటీ హాల్ పేరుతో కుల సంఘ భవనం నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. మేయర్ సమక్షంలోనే, పోలీసుల కళ్ల ముందే ఈ దాడి జరగడం శోచనీయమని పేర్కొన్నారు. దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే దేవాదాయ శాఖ, డిస్ట్రిక్ట్ కలెక్టర్, జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి ఆలయ భూమిని కాపాడాలని, దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

– ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

– సిరిసిల్ల, వేములవాడ లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను ఎస్పీ మహేష్ బీ గితేతో కలిసి పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక



ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సి పాలిటీల పరిధిలో చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి బుధవారం పరిశీలించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ స్కూల్, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న మున్సిపల్ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం చేసుకున్న ప్లాన్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పరిశీలించారు. స్కూల్, కళాశాల ఆవరణల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. అలాగే సిరిసిల్ల, వేములవాడ పట్టణంలోని సీ నారాయణరెడ్డి కళా మందిరాల్లో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ హాల్‌లో భద్రతా ఏర్పాట్లు, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం చదును చేస్తున్న స్థలాన్ని సందర్శించారు. కళా మందిరం లోపల స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కోసం ఎన్ని టేబుల్స్, అధికారులు, పోటీలో ఉన్న అభ్యర్థులకు కోసం చేస్తున్న ఏర్పాట్లను సందర్శిచారు.వాహనాల పార్కింగ్, క్రమబద్ధమైన రాకపోకలు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. మీడియా సెంటర్ ఏర్పాటుపై సూచనలు చేశారు.పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కొత్తపల్లిలో నూతన సాగు పై రైతులకు అవగాహనా సదస్సు

- డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.....

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4.



నిజామాబాద్జిల్లా కోటగిరి మండలంలోని కొత్తపల్లి రైతు వేదిక కార్యాలయంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ డ్రం సీడర్ వాడకంతో నేరుగా వరి విత్తడం, తడి-పొడి పద్ధతితో (ఆడ్ పైపు) నీటి యాజమాన్యం వంటి ఉపయోగాల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.ఈ ఆధునిక పద్ధతుల ద్వారా: పెట్టుబడి భారం తగ్గడం కూలీల ఖర్చు సుమారుగా ₹,000 వరకూ ఆదా కావడం సాగు సమయంలో సమయమంతా ఆదా కావడం అవడ్ (ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రయింగ్) పద్ధతిలో నీటి వినియోగం నియంత్రణలో ఉండడం వంటి ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. వాతావరణాన్నీ కాపాడడం, వరి పొలంలో విషవాయువులను తగ్గించడం. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. మెట్ట మరియు దుక్కి భూముల్లో ఈ పద్ధతులు అనుసరిస్తే, సమయం ఆదా కావడంతో పాటు చీడపీడల నివారణ కూడా సులభంగా చేయవచ్చని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో సతీష్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు వీరాస్వామి (డిప్యూటీ మేనేజర్), అరుణ్ ఏరియా మేనేజర్, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ప్రశాంత్ ,లక్ష్మణ్ ,గ్రామ రైతులు పుండలిక్ సీతారాం రాం కిషన్ పోచయ్య కొర్ర విట్టల్ సతీష్ లాలయ్య పెద్ద సాయిలు ధన్ సింగ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ వచ్చే వరకు పోరాటం: ఆస్కాని మారుతి సాగర్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 04:



కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసే వరకు తమ యూనియన్ పోరాటం కొనసాగిస్తుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. బుధవారం సూరారం ప్రెస్ క్లబ్ భవనంలో కుత్బుల్లాపూర్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుగ్రీవుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మారుతి సాగర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సుమారు 23వేల మందికి అక్రిడిటేషన్లు ఇప్పించగలిగామని ఆయన గుర్తు చేశారు. 103 జీవో వచ్చినప్పటికీ కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, వారికి న్యాయం జరిగే వరకు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కుత్బుల్లాపూర్ పరిధిలో ఎన్ని యూనియన్లు ఉన్నప్పటికీ, ప్రెస్ క్లబ్ భవనం అనేది జర్నలిస్టులందరి ఉమ్మడి ఆస్తి అని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు వర్తించేలా, మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు శివాజ్, ఉద్దండాపురం వెంకటేష్ గౌడ్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, సందీప్, శివ, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో-కన్వీనర్ ఉదయ్తో పాటు పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన శస్త్రచికిత్సలకు కేరాఫ్ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

- అరుదైన శాస్త్ర చికిత్స, మహిళకు పునర్జన్మ
- సర్కారులో 'పైసా ఖర్చు లేకుండా సూపర్' సేవలు!
- లక్షల వైద్యం ఉచితం

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 04 ( తెలంగాణ పత్రిక )



ప్రభుత్వాసుపత్రుల్లో ఆధునిక పరికరాలు, సూపర్ స్పెషాలిటీ సేవలతో మంచి వైద్యం ఒకప్పటితో పోల్చుకుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు ఎంతో మెరుగయ్యాయి. ఆధునిక చికిత్సలకు కేరాఫ్గా పెద్దపల్లి జిల్లా హాస్పత్రి నిలుస్తున్నాయి. 'నేను రాను బిడ్డ సర్కారు దవాఖానా'కు అనే స్థాయి నుంచి 'పోదాం పద బిడ్డో సర్కారు దవాఖానాకు' అనే దశకు చేరుకున్నాయి. కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేలా క్లిష్టమైన ఆపరేషన్లను సైతం చేస్తూ రోగులకు పునర్జన్మనిస్తున్నాయి.వ్యాధి కంటికి వచ్చినా, పంటికి వచ్చినా సామాన్యులకు నరకమే. ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే ఖర్చు భయం. ప్రభుత్వాసుపత్రికి వెళితే సేవలపై అయోమయం. ఇప్పుడా ఆందోళనను తగ్గిస్తూ స్థానిక పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రి ఆధునిక పరికరాలతో, సూపర్ స్పెషాలిటీ సేవలతో మంచి వైద్యం అందిస్తామని భరోసా అందిస్తున్నాయి. దాదాపు ఉచితంగా అందే ఈ సేవలు సామాన్యులకు వరంగా మారుతున్నాయి. ఎవరైనా,ఏ రాష్ట్రం వారైనా వీటిని వినియోగించుకోవచ్చు! నిష్ణాతులైన వైద్య బృందాలతో కార్పొరేట్ కి దీటుగా కొంతకాలంగా అరుదైన ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి ఎప్పుడు చూసినా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులతోనే అధికంగా కనిపిస్తున్నాయి. అంటే ప్రభుత్వ వైద్యంపై ప్రజలు విశ్వాసం ఉంచుతున్నారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు మెరుగైన సేవలు అందించడంతో. స్థానిక ప్రాంతీయ వైద్యశాల వైద్యులు కార్పొరేట్ వైద్యానికి తీసిపోని విధంగా అరుదైన శస్త్రచికిత్సచేసి రోగి ప్రాణాలను కాపాడారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో మరో అరుదైన వైద్య ఘనత**

బుధవారం స్థానిక సూపరింటెండెంట్ తో మా తెలంగాణ పత్రిక ప్రతినిధి తో ముఖాముఖిగా మాట్లాడుతూ శాస్త్ర చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలను, డాక్టర్ కె శ్రీధర్ వెల్లడించారు.అత్యంత క్లిష్టమైన, అరుదైన శస్త్రచికిత్సను మా యొక్క వైద్య బృందం విజయవంతంగా పూర్తిచేశామని తెలిపారు.ప్రముఖ వైద్యనిపుణులు లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమరసింహ రెడ్డి సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలోని వైద్య బృందం కడుపునొప్పితో వైద్యంకోసం ఆసుపత్రికి వచ్చిన గోదావరిఖనికి చెందిన సిరిమల్లె కోమలత ఒక నిరుపేదరోగిని పరీక్షించి, శస్త్రచికిత్స చేయకపోతే ప్రాణాలకే ప్రమాదమని ఒక నిర్ధారణకు వచ్చారు.కరీంనగర్ హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లడానికి తనకు ఆర్థిక స్తోమత లేదని గుర్తించిన వైద్యులు తమవద్ద అందుబాటులో ఉన్న లాప్రోస్కోప్ వైద్య పరికరాలతోనే శస్త్రచికిత్స చేసి కడుపు చేదులో ఉన్న రాయిని తొలగించి ప్రాణదానం చేశారు. తన అనుభవనైపుణ్యంతో అరుదైన శస్త్రచికిత్సను విజయవం తంగా పూర్తి చేసిన డాక్టర్ లాప్రోస్కోప్ సర్జన్ అమరసింహారెడ్డి డాక్టర్ సాయి ప్రసాద్ను, రోగి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇలాంటి అరుదైన శస్త్రచికిత్స చేయడం విశేషం.ఈ కార్యక్రమం లో డాక్టర్లు రామామ్ భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీకి ఘనంగా సన్మానం

- చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక



ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను కార్పొరేటర్ బనాల గీత ప్రవీణ్ ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ "సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి

- 13వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రేఖ శైలజ అశోక్ యాదవ్ .



డోర్నకల్ ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక)

మరిపెడ మున్సిపాలిటీలోని 13వ వార్డు బిజెపి అభ్యర్థి రేఖ శైలజ అశోక్ యాదవ్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మరిపెడ గ్రామంలోని 13 వ వార్డులో గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అందరూ గమనించి చేసిన అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను వార్డు సభ్యులకు వివరించారు.తమను కౌన్సిలర్గా గెలిపిస్తే మీ అందరి సహకారంతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. బీజేపీ కమలం గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కార్యక్రమానికి బిజెపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల పంపిణి.



తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 4):

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొడకండ్లలో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం కొడకండ్ల గ్రామసర్పంచ్ దూలం మమత సతీష్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. సర్పంచ్ మమత మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండి విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో మంచినైపుణ్యం ప్రదర్శించి భవిష్యత్ లో మంచి క్రీడాకారులుగా ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్. గ్రామ పంచాయతీ వార్డు మెంబెర్స్ అందె అనిల్, మార్గం వంశీకృష్ణ, ఉపాధ్యాయులు ఉమేష్ ,వేణు, కవిత, వెంకటయ్య ,మౌనిక తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పసునూరి ఉమేష్ తన పుట్టినరోజు సందర్భంగా బహుమతులను స్వంత ఖర్చులతో అందించారు. వారికి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిల్కానగర్ డివిజన్ కళ్యాణపురి లో నూతన సివరేజ్ లైన్ కు శంకుస్థాపన

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణపురి కాలనీలో నూతన సీవరేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం వారు మాట్లాడుతూ కాలనీ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు ఎన్నో రోజుల నుండి పాత సివరాజ్ పైప్ లైన్ తో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని తెలిసిన వెంటనే నూతన సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణానికి ఏర్పాటు చేయడం జరిగిందని శివరాజ్ పైప్లైన్ నిర్మాణం పూర్తయిన వెంటనే నూతన సిసి రోడ్డు కూడా వేయించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి కొకొండ జగన్ ముద్ధం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ శ్యామ్ బాలు కాలనీ వాసులు రాములు నరేష్ గౌడ్ లక్ష్మీ రాజ్యం గౌడ్ హమీద్ మొదలగువారు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాక

**- చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం అన్న నాయకత్వంలో**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి గురువారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ప్రజా పాలన – ప్రగతి బాట భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్నారు. ఈ సభకు మన అభిమాన నాయకులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పిలుపు మేరకు మన బోయినపల్లి మండలంలోని 23 గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాము.

## ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి

**- అన్ని సర్వేల్లో ముందంజలో ఉన్న 18 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ముద్దం నాగరాజు.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 4



జగిత్యాల పట్టణంలోని 18వ వార్డులో బిజెపి పార్టీ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న ముద్దం నాగరాజు మిగతా అభ్యర్థుల కంటే ప్రచారంలో ముందంజలో దూసుకుపోతున్నారు. తనను గెలిపిస్తే వార్డును అభివృద్ధిలో జగిత్యాల పట్టణంలో ముందు వరుసలో ఉంచుతానని,వార్డు అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.వార్డులోని సమస్యలపై లోతైన అవగాహన గల వ్యక్తిగా నాగరాజుకు గుర్తింపు ఉంది. గత కొన్నేళ్ళుగా వార్డులో ప్రధాన సమస్యలైనా డ్రైనేజీ,వీధి దీపాలు,రోడ్లు,మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసేవాడు. ప్రజలకు నిత్యం అందుబాటు లో ఉండే ముద్దం నాగరాజును 18వవార్డు కౌన్సిలర్‌గా గెలిపించుకుంటామని ప్రజలు ధీమా వ్యక్తం చేశారు.

## బహుజన రాజ్య స్థాపనతోనే పేదలకు అభివృద్ధి సాధ్యం కురిమెల్ల శంకరయ్య

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 04( తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి కురిమెల్ల శంకరయ్య మాట్లాడుతూ, బహుజన రాజ్య స్థాపన ద్వారానే సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం రావాలంటే అధికారంలోకి బహుజనులే రావాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు మౌలిక వసతుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా పేదలకు విద్య, వైద్యం,ఉపాధి, నివాసం వంటి మౌలిక హక్కులు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, వీధి దీపాల వంటి సమస్యలు ఇంకా అనేక ప్రాంతాల్లో పరిష్కారం కాలేదన్నారు. బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఉచిత విద్య, నాణ్యమైన వైద్యం, సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ప్రజలు మార్పు కోరుకుంటే ఏనుగు గుర్తు పై ఓటు వేసి బహుజన అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి

**- గౌరిపల్లి సర్పంచ్ కేతావత్ కళ్యాణ్**




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 04

గౌరిపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ అన్నారు. తలకొండపల్లి మండలంలోని గౌరీపల్లిలో ఉపాధి హామీ నిధులుగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ మహిళా సమాఖ్య భవనానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి, గ్రూపుల బలోపేతానికి ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలుస్తోందని, గ్రామీణ అభివృద్ధిలో మహిళల పాత్రను పెంచడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ఎంతటి భారాన్నైనా మోసేందుకు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరసింహ,ఉప సర్పంచ్ రమేష్ యాదవ్ తో పాటు వార్డు సభ్యులు,మహిళా సంఘం నాయకురాల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో ఇంటింటి ప్రచారండ అభివృద్ధే లక్ష్యంగా పట్లూరి రోజా నాగరాజు గౌడ్

సదాశివపేట, ఫిబ్రవరి 4, (తెలంగాణ పత్రిక)



సదాశివపేట పట్టణంలోని 19వ వార్డులో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజు గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలతో నేరుగా మమేకమై, గత ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పరిష్కరించిన సమస్యలను వివరించారు. గత ఐదేళ్లుగా వార్డు ప్రజల సమస్యలను తన సమస్యలుగానే భావించి పనిచేశానని ఆయన పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందిస్తూ వార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వ సహకారంతో 19వ వార్డును మరింత వేగంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి మౌలిక వసతులు అందేలా ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నాగరాజు గౌడ్ స్పష్టం చేశారు.

## రెడ్డి - మున్నూరు కాపు స్మశాన వాటిక అభివృద్ధికి రూ.38 లక్షల నిధులు మంజూరు

**- ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక



ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ప్రతి స్మశాన వాటికలో కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు ఉప్పల్ లోని రెడ్డి మున్నూరు కాపు స్మశాన వాటికలో ఇప్పటి వరకు 1 కోటి 50 లక్షల తో అభివృద్ధి పనులు పూర్తి చేశాము ఇపుడు ఆఫీస్ రూమ్ ఇతర అభివృద్ధి పనులకు రూ.38 లక్షల నిధులు మంజూరు అయ్యాయి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి రెడ్డి – మున్నూరు కాపు స్మశాన వాటిక కమిటీ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు కార్యక్రమంలో అధ్యక్షులు మేకల హనుమంత్ రెడ్డి గోనె ప్రభాకర్ రెడ్డి గిరి రామకృష్ణ ఐనాలా వెంకటేష్ డాక్టర్ రాజు మేకల దయాసాగర్ రెడ్డి పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మందుముల అంజి రెడ్డి గోనె ప్రేమ్ సాగర్ రెడ్డి సల ప్రభాకర్ రెడ్డి మేకల శరత్ రెడ్డి మేకల సామవేద్ రెడ్డి గోనె కృష్ణ రెడ్డి సిద్ధు రోకటి నర్సింగ్ రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ కి ఫిర్యాదు చేసిన వీణవంక సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 4 ( తెలంగాణ పత్రిక).



వీణవంక ఎస్సీ మహిళ సర్పంచ్ హక్కులపై జరిగిన అన్యాయంపై,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ తక్షణ జోక్యం అవసరం.వీణవంకలో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయి.వీణవంక గ్రామ సర్పంచ్‌గా ప్రజల చేత ఎన్నికైన దాసరపు సరోజన (ఎస్సీ మహిళ) శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లుల దర్శనం కోసం భక్తిశ్రద్ధలతో ఆలయానికి వెళ్లిన సందర్భంలో, ఆమెను మొక్కులు చెల్లించకుండా అడ్డుకోవడం, అవమానకరంగా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమైన,ఖండనీయమైన ఘటన,ఈ సంఘటనలో స్పష్టంగా కనిపిస్తున్నఅంశాలు:అధికారుల అధికార దుర్వినియోగం, ఒక దళిత మహిళ గౌరవానికి భంగం,రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కుల ఉల్లంఘన,ఇలాంటి ఘటనలు దళితుల హక్కులను కాపాడాల్సిన రాజ్యాంగ ఆత్మకు పూర్తిగా విరుద్ధం.ప్రత్యేకంగా, ప్రజల చేత ఎన్నికైన ఒక ఎస్సీ మహిళ ప్రజాప్రతినిధిని ఆలయ దర్శనం చేయకుండా పోలీసులుఅధికారులు హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇతర పోలీసు అధికారులు మమల్ని అడ్డుకోవడం తీవ్రమైన అన్యాయంగా భావించాలి.ఈ నేపథ్యంలో, మేము ఎస్సీ హక్కుల కోసం పోరాడే సంఘాల ప్రతినిధులుగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కిఈ ఘటనపై వివరమైన దరఖాస్తు సమర్పించడమైంది.మా డిమాండ్లు:ఈ సంఘటనపై స్వతంత్ర, నిష్పక్షపాత విచారణచేపట్టాలి.బాధ్యులైన అధికారులు, వ్యక్తులు ఎవరైనా సరే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలిఅని మేము తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్‌ను గట్టిగా కోరుతున్నాము.దళిత మహిళ గౌరవం కోసం,భక్తి స్వేచ్ఛ కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఈ పోరాటం కొనసాగుతుంది.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలోవీణవంక గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులునీల శ్రీకాంత్, ఎండి హసీనా, సజ్జు పాష, సమీల ప్రశాంతి, భోగం అనిల్, రెడ్డి రాజుల కళ్యాణి బిక్షపతి, దాసరపు కొమురయ్య, మోటం రాజు,ఒరేం అనూష అవినాష్, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతా శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ ఒరేం భానుచందర్,ఒరేం మధు, దాసరపు రాధాకృష్ణ, దాసరపు కృష్ణ చైతన్య లతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ భార్య సమయస్ఫూర్తి ఏడో తరగతి విద్యార్థి సురక్షితం

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో జరిగిన ఓ సంఘటనలో ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఎన్. కృష్ణారావు భార్య శ్రీమతి లక్ష్మి సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో హాస్టల్ నుంచి బయటకు వచ్చిన ఏడో తరగతి విద్యార్థి సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేరుకున్నాడు. ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలుడు, దమ్మపేట మండలం మందలపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో ఏడో తరగతి చదువుతున్నాడు. హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేక 01.02.2026 న మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా పాఠశాల నుంచి బయటకు వచ్చాడు. మందలపల్లి నుంచి పల్లె వెలుగు బస్సులో సత్తుపల్లి చేరుకున్న బాలుడు, అక్కడ నుంచి ఖమ్మం బస్సు ఎక్కాడు. అదే బస్సులో ప్రయాణిస్తున్న ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ కృష్ణారావు భార్య లక్ష్మి, ఒంటరిగా ఉన్న బాలుడిని గమనించి, ఆత్మీయంగా మాట్లాడి వివరాలు ఆరా తీశారు. బాలుడు హాస్టల్ నుంచి బయటకు వచ్చాడని గ్రహించిన ఆమె వెంటనే భర్త కృష్ణారావుకు సమాచారం అందించారు.ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఎన్. కృష్ణారావు వెంటనే ఈ విషయాన్ని ఖమ్మం ఇంటెలిజెన్స్ రామోజీ రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, వారి ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అప్రమత్తమయ్యారు. బస్సు ఖమ్మం బస్టాండ్‌కు చేరుకున్న వెంటనే అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల సహకారంతో బాలుడిని గుర్తించి, తండ్రికి సురక్షితంగా అప్పగించడం జరిగింది.ఈ సంఘటనలో ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ కృష్ణారావు మరియు ఆయన భార్య లక్ష్మి చూపిన బాధ్యత, మానవీయత, సమయస్ఫూర్తిని గుర్తించిన ఇంటెలిజెన్స్ శ్రీ విజయ్‌కుమార్ గారు,శ్రీ కార్తికేయ, ఇతర సీనియర్ అధికారులు హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో దంపతులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా రూ.10,000 నగదు క్యాష్ రివార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి ఇలానే అప్రమత్తంగా, ప్రజల పట్ల బాధ్యతతో పని చేయాలని, చిన్న సమాచారమే పెద్ద ప్రమాదాన్ని నివారించగలదని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ సిబ్బంది మాత్రమే కాకుండా, వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా విభాగానికి గర్వకారణమని ప్రశంసించారు. ఈ సంఘటన ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

# సుల్తానాబాద్, పెద్దపల్లిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- బుద్ధి మాంద్యం పిల్లల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు .
- నెల రోజుల లోపు చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

పెద్దపల్లి ,ప్రతినిధి ఫిబ్రవరి 4( తెలంగాణ పత్రిక )

బుద్ధి మాంద్యం పిల్లల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్, పెద్దపల్లి పట్టణాలలో విస్తృతంగా పర్యటించారు.సుల్తానాబాద్ పట్టణంలో బుద్ధి మాంద్యం పిల్లలకు ఏర్పాటు చేసిన పాఠశాల, చిల్డ్రన్ హోమ్, వృద్ధాశ్రమం, ఔషధ గోడౌన్, పెద్దపల్లి పట్టణంలోని చిల్డ్రన్ హోమ్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,బుద్ధి మంద్యం పిల్లలకు ఏర్పాటుచేసిన పాఠశాలలో వారి అభివృద్ధి చెందుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పిల్లలకు అవసరమైన ఫిజియోథెరపీ సేవలు పూర్తి స్థాయిలో అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఫిజియోథెరపిస్ట్ సేవలను పూర్తి స్థాయిలో వాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎదుగుదల సరిగ్గా లేని పిల్లలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్డును వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమం కు సరఫరా చేసిన వస్తువులను తనిఖీ చేసి త్వరగా వృద్ధాశ్రమం ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులు ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులు నెల రోజులలో పూర్తి కాని పక్షంలో సంబంధిత ఇంజనీరింగ్



అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం గట్టేపల్లి లోని ఎం.పీ.పీ.ఎస్.పాఠశాల ను సందర్శించి విద్యార్థుల హాజరు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఔషద గోడౌన్ లో మెడిసిన్ స్టాక్ కట్టుదిట్టంగా మెయింటైన్ చేయాలన్నారు. పెద్దపల్లి చిల్డ్రన్ హోమ్‌లో కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందుతున్న సేవల వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- 6వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నాగుల మాణెమ్మ

సదాశివపేట ఫిబ్రవరి 4, (తెలంగాణ పత్రిక )

ఆదరించి నన్ను గెలిపిస్తే నిరంతరం అండగా ఉంటూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతారని సదాశివపేట 6 వ వార్డు అభ్యర్థి నాగుల మణెమ్మ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కృష్ణ నగర్ కాలనీలో 6వ వార్డు లో తనదైన శైలిలో ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ తనను ఆశీర్వదించాలని ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు నాగుల విజయ కుమార్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో వార్డును అభివృద్ధి పరుస్తానన్నారు. నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోల్కూరు సర్పంచ్ నాగరాజు,వెల్టూరు, కొలుకూరు మాజీ సర్పంచ్ సత్య



నారాయణ, మాణిక్యం , బిఆర్ఎస్ నాయకులు గంజి రమేష్, శ్రీశైలం, కాజా , నాసిర్, బాబా మంబిగారి ఆంజనేయులు, ఆనంద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులి మామిడి మమత రాజు





సదాశివపేట, ఫిబ్రవరి 4, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోని 12 వవార్డులో భారీ జనసంద్రోహంతో గడప గడప తిరుగుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కరపత్రాన్ని పంచుతూ 12 వ వార్డు అభ్యర్థి పులిమామిడి మమత రాజు దంపతులిద్దరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ అందించగలరని ఓటరు మహాషయుల ను విజ్ఞప్తిచేశారు. ఇట్టి సందర్భంగా పులి మామిడి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందజేస్తుందని అందువలనే ప్రజలందరూ కాంగ్రెస్ వెనకానే ఉన్నారని, బిఆర్ ఎస్ పార్టీ కనుమరుగై పోతుందని అన్నారు. సంగారెడ్డి మరియు సదాశివపేట రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసు కోబోతుందని వారు మీడియా ముఖంగా తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. అదేవిధంగా 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వద్ద బింబాధర్ చారీ, బక్కప్ప, ఫయాజ్, మొయిజ్, రియాజ్, షకీల్, సురేష్, పి.ఎం. ఆర్ యువసేన నాయకులు మాణిక్యం, పరమదాసు, సంగమేష్, అనిల్, అఖిల్, అంజి, రాము, సోమ శంకర్,ఖరీం, అభిమానులు, మహిళలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు సీఎం కప్ పోటీలు

- ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్:04 ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)



సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందు కు దోహద పడుతాయని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మండల కేంద్రమైన ముధో ల్ లోని బాలుర గురుకుల పాఠశాల లో నియోజకవర్గ స్థాయి క్రీడ పోటీల కు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ ను కనబర్చాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల్లో దాగివున్న క్రీడను వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలను తెలియజేశారు. రెండు రోజులపాటు సీఎం కప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నా రు. నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీల్లో (కబడ్డీ బాలురవిభాగం)లో బాసర, కుబీర్, (కబడ్డీ బాలికల వి భాగం)లో బైంసా, తానూర్, (వాలీ బాల్ బాలుర విభాగం)లో కుబీర్,లో కేశ్వరం,(వాలీ బాల్ బాలికల విభా గం)లో కుబీర్,ముధోల్ జట్లు ప్రథమ ద్వితీయ స్థానాల్లో గెలుపొందాయి. గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే చేతు ల మీదుగా బహుమతులను ప్రధా నం చేశారు. నియోజకవర్గ సీఎం కప్ పోటీల్లో సుమారు 400 మంది వి ద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో ముధోల్ సర్పంచ్ షబానా- ఎజాజోద్దీన్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, దేగాం సర్పంచ్ సుష్మా రెడ్డి,ముధోల్ ఉప సర్పంచ్ లావణ్య- సాయినాథ్, ఏం ఈ వో రమణ రెడ్డి,ముధోల్, బాసర ఎంపీడీవోలు లవ కుమార్, దేవేందర్ రెడ్డి, ఏంపీవో చంద్రశేఖర్, సూపర్డెం ట్ అశోక్, పీఈటి మచ్చగిరి శ్రీనివా స్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న,నాయకులు తాటివార్ రమే ష్, ధర్మపురి శ్రీనివాస్, సప్పటోళ్ళ పోతన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు

## బంజారా సంత్ సేవాలాల్ జన్మదినంగా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు.




తెలంగాణ పత్రిక :ఫిబ్రవరి 4. వర్ని మండలం:

బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆల్ ఇండియా బంజార సేవ సంఘం ఆధ్వర్యంలో వర్ని మండలం లోని సేవాలాల్ తండా నందు సేవాలాల్ మహారాజ్ ఆలయం సమీపన శనివారం నుండి ఆదివారం వరకు వాలీబాల్ టోర్నమెంట్ క్రీడా పోటీలు నిర్వహించ బడతాయి.ఈ సందర్భంగా గ్రామీణ యువతలో ఐక్యతను పెంపొందించడానికి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం చేకూరుతుంది బంజారా సంఘాలు మరియు యువజన సంఘాల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించబడును. మండలంలోని గ్రామీణ బంజారా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గెలుపొందిన క్రీడ జట్లకు నగదు బహుమతులు అందజేయను. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు ఆల్ ఇండియా బంజార సేవ సంఘం నేతలు మండల అధ్యక్షులు మాలోత్ గంగారం,ప్రధాన కార్యదర్శి బానోత్ సరిచంద్, యువజన అధ్యక్షులు పాల్వ శ్రీనివాస్, జిల్లా యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ నరేష్, జిల్లా యువజన ఉపాధ్యాక్షుడు కేతావత్ రమేష్, తదితరులు పాల్గొంటారు.

## గ్రామ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి

- కొదురుపాక గ్రామానికి బండి సంజయ్ అండ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక

బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని రోడ్ నెంబర్ 8లో తీవ్ర నీటి కొరత ఏర్పడిందని గ్రామస్తులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన బండి సంజయ్ తమ ఎంపీ నిధుల నుంచి బోరు మంజూరు చేసి వేయించడం జరిగింది. గ్రామస్తులు అడగగానే స్పందించి బోరు వేయించడమే కాకుండా, బోరు మోటర్‌ను కూడా పంపించడం జరిగింది. బుధవారం రోజున బోరు మోటర్‌ను విజయవంతంగా బిగించడం జరిగింది. గ్రామ ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందించే బండి సంజయ్ కొదురుపాక గ్రామ ప్రజల పక్షాన, భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొదురుపాక గ్రామ సర్పంచ్ కత్తెర పాక మంజుల సుధాకర్, ఉప సర్పంచ్ బాలగోని గోపాల్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీకి ఉప్పల్ ఎక్సైజ్ సిఐ ఓంకార్ సన్మానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు ఉప్పల్ ఎక్సైజ్ సీఐ ఓంకార్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంలో ఆయన కమిటీ సభ్యులను అభినందిస్తూ సన్మానించారు. ఉప్పల్ ఎక్సైజ్ సిఐ ఓంకార్, ఈ సందర్భంగా మాట్లాడుతూ,"సమాజంలో ప్రజలకు వాస్తవాలను తెలియజేసే బాధ్యతాయుతమైన పాత్రను మీడియా నిర్వహిస్తోంది. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చేలా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను. చట్టపరమైన అవగాహన, సామాజిక బాధ్యత విషయంలో మీడియా కీలకంగా వ్యవహరించాలి. ఉప్పల్ ప్రాంతంలో శాంతిభద్రతలు, ప్రజా సంక్షేమానికి సంబంధించి మీడియా నుంచి ఎల్లప్పుడూ సహకారం అవసరం. ఈ క్లబ్‌కు, కమిటీకి ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తరఫున ఎప్పుడూ పూర్తి సహాయ సహకారం ఉంటుందని" హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## మైనర్ బాలికకు అసభ్యకర మెసేజ్‌లు పంపిన మైనర్ బాలుడు

**– సోషల్ మీడియాలో అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు సీఐ. వెంకటేశ్వర్లు**




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక

ఇంస్టాగ్రామ్ ద్వారా మైనర్ బాలికకి అసభ్యకరమైన మెసేజ్‌లు చేస్తూ, ఫొటోలు పంపించి ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్న మైనర్ బాలుడు పై కేసు నమోదు చేసి విచారణ అనంతరం మైనర్ బాలుడిని ఈ రోజు జువెనైల్ బోర్డు ముందర సత్ర్పవర్తన గురించి ప్రవేశ పెట్టడం జరిగిందని ఒక ప్రకటనలో చందుర్తి సీఐ.వెంకటేశ్వర్లు తెలిపారు.పూర్తి కథనం ప్రకారం మైనర్ బాలుడు తన ఇంస్టాగ్రామ్ ఐడి నుండి మైనర్ బాలిక ఇంస్టాగ్రామ్ ఐడి కి అసభ్య కరమైన సందేశాలు పంపిస్తూ మరియు తనను ప్రేమించాలని లేదంటే మీ తల్లిదండ్రులకు నీ గురించి అసభ్యకరంగా చెప్తానంటూ బెదిరిస్తున్నడని దరఖాస్తు మేరకు మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మరియు ఎవరైనా సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ అమ్మాయిలను వేధించినట్లు ఫిర్యాదు అందినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 24 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా చలపాటి శివకృష్ణ.



కోదాడ: ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక)

మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకుడిగా కృషి చేస్తానని ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చలపాటి శివకృష్ణ అన్నారు. బుధవారం వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 24 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,అంబటి కర్ర శ్రీనివాసరావు, కందరబోయిన వీరస్వామి, కందరబోయిన వేలాద్రి, రాయపూడి వెంకటనారాయణ, మైస రమేష్, అంబటి వెంకటేష్, ఓరుగంటి పాండు, అంబటికల వెంకన్న మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కరివేపల్లి సుకన్య, బెతు సావిత్రి, పెద్ద ఎత్తున మహిళలు యువకులువార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చిరుపై అభిమాన గీతం చిరు చేతుల మీదుగా ఆడియో ఆవిష్కరణ



సదాశివపేట, ఫిబ్రవరి 4, (తెలంగాణ పత్రిక)

మార్కెట్ కమిటీ డైరెక్టర్, మూడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రేణుక చిరుకు అభిమాని అయిన చిరు ప్రేమతో రూపొందించిన ప్రత్యేక పాట ఆడియోను గురువారం చిరు స్వయంగా ఆవిష్కరించారు. అభిమానుల స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను ప్రతిబింబించేలా రూపొందిన ఈ పాటకు చిరు చేతుల మీదుగా ఆవిష్కరణ జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చిరు అభిమానులు మాట్లాడుతూ చిరు లాంటి యువత రాజకీయాల్లో ముందుకు రావడం ప్రజాసేవకు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో స్పందించే వ్యక్తిగా చిరు ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. వార్డులో ఏ సమస్య తలెత్తినా తన స్వంత వనరులతోనైనా పరిష్కరించేందుకు ముందుకు వచ్చే వ్యక్తిత్వం చిరుదని ప్రశంసించారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ, రాజకీయాల్లో నిబద్ధతతో సేవ చేయగల నాయకుడిగా చిరు నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి యువ నాయకులు రాజకీయాల్లో ఉన్నట్లయితే ప్రజాసేవ మరింత చురుగ్గా, సమర్థవంతంగా జరుగుతుందని అభిమానులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సద్దాం, సాజీద్, ఖదీర్, సలీం, తయ్యుబు, హైమాద్, నాని, ఎజాస్, లడ్డు, రియాజ్, సర్వార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తరగతి గది నుంచి బయట ప్రపంచాన్ని చూడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4




తరగతి గదిలో పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, బయట ప్రపంచంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలు ఆలోచించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా తమ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావాలంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహం కీలకమని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహించనున్న "ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్" బూట్ క్యాంప్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు చూపేలా ప్రాజెక్టులు రూపొందించేందుకు ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అలాంటి ప్రాజెక్టులను ఉత్పత్తుల రూపంలోకి తీసుకువచ్చే దిశగా విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ బూట్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ బూట్ క్యాంప్ ద్వారా ఉపాధ్యాయులు పొందిన జ్ఞానం, అనుభవాలను తరగతి గదిలో విద్యార్థులకు అందించి, వారి సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు రూపొందించిన నవకల్పనలను ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంలో వాద్వానీ ఫౌండేషన్, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, పీఎం శ్రీ పాఠశాలలు భాగస్వాములుగా వ్యవహరించి విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి నుండి విభం వ్యాస్, వాద్వానీ ఫౌండేషన్ నుండి శ్యామ్, డాక్టర్ హెచ్. శ్రీనివాస్ వరప్రసాద్, అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ భరత్ కృష్ణ, ప్రిన్సిపాల్ రవికుమార్, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే సిబ్బందిని ప్రోత్సహించడం







**– వైద్యసిబ్బందికి 'ఉత్తమ' అవార్డులు**

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 04 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా ప్రభుత్వ దవాఖానలో పని చేస్తున్న సిబ్బందికి, వారి పని తీరు ఆధారంగా ప్రతీ నెల ఒక్కరికి ఉత్తమ సిబ్బంది అవార్డు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కొండా శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యోగంలో పోటీతత్వంతో ముందుకెళ్లాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణలో నిలిచిందన్నారు. ఈ క్రెడిట్ అంతా రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వైద్య సిబ్బందిదేనని కొనియాడారు. డాక్టర్లు చికిత్స రాస్తే. దాన్ని అమలు చేసి, పేషెంట్ కోలుకునేదాకా కంటికి రెప్పలా కాపాడేది నర్సులే. అత్యవసర సమయాల్లో వాళ్లు చూపిస్తున్న అంకితభావం అద్భుతం. ఇలాంటి అవార్డులతో వారిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని ఫిబ్రవరి నెలకు గాను డాక్టర్ సాయి భవాని లాబ్ టెక్నిషియన్ శ్రీ పి. అజయ్ లకు వారి వారి విభాగంలో ప్రత్యేక ప్రతిభ కనబర్చినందుకు గాను వీరిద్దరికీ స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

-మొదటిపేజీ తరువాయి


కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. రాష్ట్రంలో రైల్వేకు రూ.5,400 కోట్లకుపైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. కొన్నివర్గాలను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఆరాటపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత పెడుతోంది. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోంది. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపట్లేదు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారు. రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం' అని నితిన్ నబీబ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీలో మార్పులు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో విద్యుత్ కొత్త కనెక్షన్ల జారీలో రేపటి నుంచి భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఇందుకోసం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. గతంలో స్తంభాలు, లైన్స్ కోసం వినియోగదారుల నుంచి దూరాన్ని బట్టి ఒక్కో విధంగా ఫీజు వసూలు చేసేవారు. రేపటి నుంచి ఫిక్స్డ్ ఛార్జీలు ఉండనున్నాయి. గృహ విద్యుత్ కనెక్షన్లకు 1 కిలో వాట్ వరకు రూ.500 వరకు వసూలు చేస్తారు. 1 కిలో వాట్ నుంచి 5 కేవీ వరకు రూ.500 వసూలు చేస్తారు. ఆపై ప్రతి అదనపు కిలో వాట్‌కు రూ.600 చొప్పున వసూలు చేస్తారు. 5కిలో వాట్ల నుంచి 20కిలో వాట్ల వరకు రూ.2,900 వసూలు చేస్తారు. అక్కడ్నించి ప్రతి అదనపు కిలో వాట్‌కు రూ.1,500 చొప్పున వసూలు చేస్తారు. 20 కిలో వాట్లు ఆ పైన.. రూ.10,000 వసూలు చేయనున్నారు. వాణిజ్య కనెక్షన్లు అయితే 1 కిలో వాట్ వరకు రూ.1,000 వసూలు చేస్తారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన కామెంట్స్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

12 ఏళ్లుగా కేంద్రంలో మీ ప్రభుత్వం ఉన్నా చిల్లి గవ్వ కూడా తేలేని నువ్వు, బీజేపీ పార్టీ కౌన్సిలర్లు గెలిస్తే నిధులు వరదలా ఎలా పారిస్తావు. ఇక్కడ ఉన్నది బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో వేములవాడ రాజన్న ఆలయంతో పాటు, పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది.

## సీజనల్ వ్యాధుల పై కళా ప్రదర్శన



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 4 ఫిబ్రవరి 2026

నాగరాల గ్రామం మొదటి సెంటర్లో సీజనల్ పై వనపర్తి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలపై జిల్లా కళాకారుల బృందం సీజనల్ వ్యాధులపై ఆటపాటలతో నగరాల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో నాగరాల గ్రామ సర్పంచ్ గుంటిమహదేవ్, ఉప సర్పంచ్ సి. కురుమయ్య,వార్డ్ మెంబర్స్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమారి ఆంజనేయులు, సెక్రటరీ మహిళలు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అందరికీ సమాన అవకాశాల కల్పన

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక**

అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పలు సంక్షేమ శాఖల ఆద్వర్యంలో బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తుందని వివరించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు నిబంధనలకు అనుగుణంగా తమ కార్యాలయంలోని అటెండర్ నుంచి అన్ని స్థాయిల అధికారులకు సమాన అవకాశాలు కల్పించాలని, అన్ని వర్గాల పేద, బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వ ఫలాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదివే అవకాశం వచ్చిన విద్యార్థులు మంచిగా అభ్యసించి, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత ఉద్యోగాలు, స్థానాల్లో స్థిరపడి తమ ప్రాంతంలోని వారికి ఆదర్శంగా నిలువాలని పిలుపు నిచ్చారు. ఈ ఏడాది యూనైటెడ్ బై యూనిక్యూ అనే నినాదంతో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని వైద్యశాలల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రోగ నిర్ధారణ జరిగితే ఉన్నత దవాఖానల్లో వైద్యం, మందులు అందిస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ అంటూ వ్యాధి కాదని, వారిని చేరదీసి వైద్య సహాయం అందించాలని




సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాల్లో అన్ని వర్గాలతో ముందుకు వెళ్ళాలనేది ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు. ప్రభుత్వ ఫలాలు అందరికీ అందేలా చూడాలని సూచించారు. క్యాన్సర్ పై డాక్టర్ హారిక వివరించారు. పొగాకు ఉత్పత్తులు, తినే.. మద్యం తాగేవారికే ఎక్కువగా క్యాన్సర్ వస్తుందని తెలిపారు. అలాగే రెడీమేడ్ ఫుడ్స్, ఎక్కువ ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వివరించారు. రోజు వారి ఆహారంలో కూరగాయలు, పండ్లు తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. క్యాన్సర్ నిర్ధారణ, వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అనంతరం సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఎస్టీ సంక్షేమ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సీపీఓ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్ కార్పొరేటర్ గా 10 సంవత్సరాలు

**- డివిజన్ అభివృద్ధికి కృషి చేసిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక**

నాచారం డివిజన్ కార్పొరేటర్ గా పది సంవత్సరాలు పూర్తి డివిజన్ అభివృద్ధికి కృషి చేసిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ పుట్టినరోజు వేడుకలను కలిపి బుధవారం ఏఎన్ఆర్ గార్డెన్లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి కార్పొరేటర్ కు సాయిజన్ శేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేయడమైనది మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాజీ కార్పొరేటర్ గంధం జోష్నా నాగేశ్వరరావు కొత్త రామారావు నియోజక వర్గంలోని పది డివిజన్లో బారాస పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు సుమారు 3000 మంది



నాచారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ సంఘాలు పుర ప్రముఖులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలి

**- మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో**

**- ఎస్పీ రోహిత్ రాజ్**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4**

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఇందులో భాగంగానే జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 08 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,04 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు ఈ నెల 11వ తేదీన జరగనున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా మూడు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 101 పోలింగ్ స్థానాలలోని 288 పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. ఇందులో సాధారణ పోలింగ్ కేంద్రాలు 148, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు 125 మరియు 15 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు.మున్సిపాలిటీల వారీగా సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎన్నికల పోటీలో




నిలుచున్న అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల వద్ద నుండి అనుమతులు పొందిన తర్వాతనే తమ ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. అనుమతులు లేనియెడల ఎన్నికల నియమావళి ప్రకారం అట్టి అభ్యర్థుల పై కేసుల నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లను ప్రలోభపరిచే విధంగా ఎవరైనా నగదు,మద్యం,ఇతరత్రా సామాగ్రిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, 1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి,పాల్వంచ సీఐ సతీష్, ఇల్లందు సీఐ సురేష్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# 23వ వార్డు గడప గడప ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ వల్దాస్ లక్ష్మి రెబల్ శ్రీను

**తెలంగాణ పత్రిక సూర్యాపేట ఫిబ్రవరి 4**

సూర్యాపేట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 23వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్దాస్ లక్ష్మి గెలుపు కోసం రెబల్ శీను, మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్ గార్లు కలిసి గడపగడప ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రవేశ పెట్టినటువంటి పథకాలను తెలుపుతూ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డులో పెండింగ్ గా ఉన్నటువంటి పనులను పూర్తి చేసి వార్డులో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి అభివృద్ధిని ఎక్కువ చేసుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుస్తే ఉంటుంది కనుక అత్యధిక మెజార్టీతో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. వార్డు అభ్యర్థులకు సేవ చేయడానికి వచ్చామని గతంలో వార్డు సంబంధించిన చాలా విషయాలలో మా సహాయ సహకారాలు అందించమని ఇంకా అంతకుమించి ఎక్కువ సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వస్తున్నామని వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్దాస్ జీవన్, బొజ్జ నిరన్, పిడమర్తి వెంకటేష్, పందు, వల్దాస్



ముఖేష్, పానగంటి శాంతి, కుక్కల వంశీ, వల్దాస్ నరేష్, వల్దాస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరో వార్డులో దూసుకుపోతున్న డాక్టర్ కోడి శ్రీనివాస్

**- 6వ వార్డు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చండూరు తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 4 ఫిబ్రవరి**



చండూరు మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన సీనియర్ నాయకుడు, డాక్టర్ కోడి శ్రీనివాసులు 6 వ వార్డు అభ్యర్థి కాంగ్రెస్ చేయి గుర్తుకు సింబల్ పై పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు సిపిఐ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను తెలిపారు వార్డులో త్రిముక పోరు గా మారింది, బిజెపి అభ్యర్థి గణ విజయానికి యువతలో బలమైన నాయకుడుగా, కాలనీ వాసులతో సంబంధాలు కలిగి ఉండడం, తన సామాజిక వర్గ బలం తనకు అండగా ఉండడం, స్థానికుడిగా కాలనీ సమస్యలు తెలిసి ఉండడం, గత కొంతకాలం నుంచి కాలనీ వాసులకు సహాయ సహకారాలు అందించడం తనకు కలిసొచ్చే అంశం. కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

**- సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి**



**దుబ్బాక, ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక):**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 లో భాగంగా దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రిజిస్టర్ ను చెక్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ప్రతి వాహనాన్ని క్షుహుణంగా తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాహనాలను తనిఖీ చేసే ప్రక్రియను వీడియో తియ్యాలని, విధులు పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

## యూరియా కొరత తీర్చడంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం విఫలం



**చిలుకూరు ఫిబ్రవరి 04: ( తెలంగాణ పత్రిక )**

రైతులకు యూరియాను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ఘోర వైఫల్యం చెందాయని సిపిఐ నాయకులు ఆరోపించారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కోదాడ టు హుజూర్నగర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు, పలువురు మాట్లాడుతూ, రైతులు యూరియాను తీసుకోవడం కోసం ప్రభుత్వాలు ఒక కొత్తగా యాప్ ను తీసుకువచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ యాప్ ద్వారా ఆన్లైన్లో యూరియాను రైతులు బుక్ చేసుకోవడం చాలా సమస్యగా మారిందని అన్నారు. ప్రతి రైతుకి ఆండ్రాయిడ్ మొబైల్ ఉంటేనే ఇది ఆన్లైన్లో బుక్ చేసుకోవడం సాధ్యం అవుతుందని ఈ ఆండ్రాయిడ్ మొబైల్ గురించి అవగాహన లేనటువంటి రైతులు మరియు ఆర్థికంగా ఖరీదైనటువంటి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయలేనటువంటి రైతులు తీవ్రస్థాయిలో ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయా మండలాలకు సంబంధించిన రైతులకు వారి మండలానికి సంబంధించిన సొసైటీల ద్వారానే రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇట్టి యూరియా సమస్యను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజలు డిమాండ్ చేశారు,కోదాడ టు హుజూర్నగర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తుండగా చిలుకూరు మండల అగ్రికల్చర్ ఆఫీస్ కి సంబంధించినటువంటి ఉద్యోగులు అక్కడికి వచ్చి సిపిఐ నాయకులతో మాట్లాడి రైతులకు సంబంధించిన యూరియా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేకు సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, మండవ అచ్చయ్య, కస్తూరి సైదులు, పిల్లుట్ల కనకయ్య, దంతగాని వీరస్వామి, మాదారపు వెంకటేశ్వర్లు, దొడ్డ నాగేశ్వర్ రావు, పిల్లుట్ల కృష్ణయ్య, మాదాసు చిన్న ముత్యాలు, టైలర్ సైదులు, బాలేబోయిన రవి,సిద్దెల రాములు, కొండ శేషయ్య,కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, బొడ్డు కాశయ్య, కాసాని అంజయ్య, హోటల్ జానీ,మాదాసు ప్రశాంతు, గోసు శంబయ్య,తదితరులు పాల్గొన్నారు,

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం


## శాంతినగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన యువనేత సిద్ధార్థ



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 4:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని 26వ వార్డు శాంతినగర్‌లో యువనేత నల్లమోతు సిద్ధార్థ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. వార్డ్ ప్రజలు, కార్యకర్తల కోలాహలం మధ్య రిబ్బన్ కట్ చేసి ఈ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ మన వార్డు అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి గడపకు చేరాలన్నా అది బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మన అభ్యర్థి నారబోయిన నాగరాజుని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కారు గుర్తుకు వేసే ప్రతి ఓటు మన వార్డు భవిష్యత్తుకు పునాది అని, వార్డులో ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి. మన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించండి. యువత, మహిళలు అందరూ ఏకతాటిపై నిలబడి గులాబీ జెండాను రెపరెపలాడించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నభిమోజు నాగార్జున చారి, జొన్నలగడ్డ రంగారెడ్డి, కుందూరు వీరకోటి రెడ్డి, చిట్టిబాబు నాయక్, పాలుట్ల బాబయ్య, పందిరి వేణు, పట్టాభి, నకిరేకంటి రాబర్ట్, గడ్డం కృష్ణ, వినోద్ మరియు మహిళలు, యువత పాల్గొన్నారు.

## నంది వాడలో చిరుత పులి సంచారం

– భయం గుప్పెట్లో ప్రజలు



కామారెడ్డి ,ఫిబ్రవరి 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో అటవీ జంతువుల దాడులు హద్దులు దాటుతున్నాయి. నందివాడ గ్రామ శివారులో మంగళవారం రాత్రి చిరుతపులి పంజా విసరడంతో రెండు సంవత్సరాల లేగదూడ బలైంది. దాడికి సంబంధించి అధికారులు పరిహారం లెక్కలు చెబుతున్నా, రైతులు మాత్రం కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఘటన వివరాల్లోకి వెళితే నందివాడకు చెందిన సంకు రాజు అనే రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్ద కట్టేసిన రెండేళ్ల లేగదూడను చిరుతపులి చీల్చి చెండాడింది. ఉదయం పొలానికి వెళ్లిన రైతు రక్తపు మడుగులో పడి ఉన్న దూడను చూసి గుండె పగిలినంత పనైంది. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా, వారు వచ్చి ఇది చిరుత దాడేనని ధృవీకరించి చేతులు దులుపుకున్నారు. మృతి చెందిన లేగదూడ విలువ రూ.30 వేలు ఉంటుందని రైతు పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా ఎర్రపహాడ్, దేమి, మోతె గ్రామ శివారుల్లో చిరుత దాడులు జరుగుతూనే ఉన్నాయి. చిరుత అడుగుజాడలు కనిపిస్తున్నా, ప్రజలు మొరపెట్టుకుంటున్నా అటవీ శాఖ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. మరోవైపు ఉపాధి హామీ పనులు మొదలవుతున్నాయి. ఉపాధి హామీ పనుల నిమిత్తం పొలాల గట్ల వెంట పనికి వెళ్లే కూలీల ప్రాణాలకు రక్షణ ఏది ? మనుషుల పై దాడి జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా ? మాకు నష్టపరిహారం ఖాతాల్లో పడుతుందని ఉచిత సలహాలు ఇవ్వడం మానుకుని భయం లేని బతుకు కావాలని రైతులు, మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటన పై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ను వివరణ కోరగా చిరుత తన పరిధిలోనే సంచరిస్తోందని తెలిపారు.

## చండూరు 2వ వార్డులో కాంగ్రెస్ ప్రభంజనం గెలుపు మనదే



ఫిబ్రవరి 4:(తెలంగాణ పత్రిక)

చండూరు మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మన బుషిపాక వాసు విజయాన్ని కాంక్షిస్తూ ఈరోజు జరిగిన ప్రచారం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి, మన సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే నాయకుడు వాసు ప్రజల నుండి బ్రహ్మరథం పడుతున్నారు. 'జై కాంగ్రెస్ జై జై రాజన్న' నినాదాలతో వార్డు వీధులన్నీ మారుమోగాయి. పేదల సంక్షేమమే ధ్యేయంగా,వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మన బుషిపాక వాసు,హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం. మీ అమూల్యమైన ఓటు వార్డు అభివృద్ధికి బాట గుర్తుంచుకోండి. హస్తం గుర్తును మరువకండి బుషిపాక శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.

## 16వ వార్డు ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

– వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కరిముల్లా బాబా షేక్



కోదాడ : ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక)

కోదాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 16వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ కరీముల్లా బాబా నూతనంగా బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, దశాబ్దాలుగా ఇక్కడ పరిష్కారం కాని సమస్యగా ఉన్న 33/11 కేవీ విద్యుత్ వైర్లను తొలగించడమే కాకుండా, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని తెలిపారు.ప్రస్తుతం 16వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న షేక్ కరీముల్లా బాబా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సామాన్య వ్యక్తి అని, ప్రజలకు ఎక్కడ ఏ కష్టం వచ్చినా ఆపద సమయంలో ఆదుకునే మంచి మనసున్న నాయకుడని, అలాగే ఈ వార్డు అభివృద్ధికి పూర్తి కట్టుబాటుతో పనిచేసే వ్యక్తి కరీముల్లా అని అన్నారు. 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కరీముల్లా కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మగ్బుల్, కోదాడ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయుం, వార్డు ఇంచార్జ్ కరుణాకర్, పుల్లారావు, ఇమ్రాన్ ఖాన్, సురేష్, బాబా, సోంద్ మియా, మౌలాలి, ఖాసీం, అప్రోజ్, నిజాం, అజ్మీర్, సలీం, నాగులు మరియు తదితరులు కార్యకర్తలు మహిళలు పెద్దలు యువకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పెబ్బేరు లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్‌కు ప్రతిష్టాత్మక సన్మానం

– సర్.సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డులకు విద్యార్థుల ఎంపిక



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక):

పెబ్బేరు పట్టణానికి చెందిన లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన సర్..సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డులకు ఎంపిక కావడం గర్వకారణమైంది. అదే విధంగా, పాఠశాల ప్రిన్సిపాల్ మీనిగా ప్రభావతి వెంకటయ్య ఈ అవార్డుల్లో ప్రత్యేకంగా ప్రదానం చేసే గురుబ్రహ్మ అవార్డుకు ఎంపికయ్యారు. విద్యార్థుల విభాగంలో పి.శశికృష్ణ 2వ తరగతి, ఎం.పవన్ కుమార్ యాదవ్ 9వ తరగతి, బి.నిఖిల్ 6వ తరగతి, రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంక్‌ను సాధించడంతో పాటు జిల్లాస్థాయిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యే, నటుడు శ్రీకాంత్, శివాజీ రాజా, సుచిర్ ఇండియా అధ్యక్షులు లయన్ కిరణ్ తదితర ప్రముఖులు పాల్గొని, విద్యార్థులను, ప్రిన్సిపాల్ మీనిగా ప్రభావతి వెంకటయ్యలను ఘనంగా సన్మానించి షీల్డులను అందజేశారు. అలాగే, లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా పాఠశాలకు ప్రత్యేకంగా మెమెంటోలు అందజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ మీనిగా ప్రభావతి వెంకటయ్య, తెలిపారు. ఈ విజయాలపై పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ అభ్యర్థులకు సూచనలు తెలిపిన అదనపు కలెక్టర్



కామారెడ్డి , ఫిబ్రవరి 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి భవన్‌లో పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుమోహన్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ఎన్నికల నిబంధనల పై విస్తృతంగా సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుండి ఫలితాలు ప్రకటించే తేదీ వరకు చేసిన ఎన్నికల ఖర్చులన్నింటినీ ప్రతిరోజూ ఖచ్చితంగా లెక్కలలో నమోదు చేయాలని, రిటర్నింగ్ అధికారి అందజేసిన ఖర్చుల రిజిస్టర్‌లో బిల్లులు, వోచర్లు, రసీదులతో సహా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత తేదీల్లో ఖర్చుల ఖాతాలను వ్యయ పరిశీలకుడు లేదా అధీకృత అధికారికి తనిఖీ కోసం సమర్పించాల్సిందిగా తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం వాహనాల వినియోగం, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఊరేగింపులు నిర్వహించేందుకు ముందస్తుగా రిటర్నింగ్ అధికారి లేదా సహాయ రిటర్నింగ్ అధికారి నుండి వ్రాతపూర్వక అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా వాహనాలు లేదా లౌడ్ స్పీకర్లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని,అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్, పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లను నిర్ణీత ఫార్మాట్లలో నియమించుకుని, రిటర్నింగ్ అధికారి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ , ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు జారీ చేసే సూచనలు, ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి ప్రలోభాలు, బెదిరింపులు, లంచాలు లేదా ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగం చేయరాదని అధికారులు స్పష్టం చేశారు. మోడల్ కోడ్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, ఫలితాలు ప్రకటించిన తర్వాత చట్టబద్ధమైన వ్యవధిలోపు ఎన్నికల వ్యయ ఖాతాల తుది లెక్కలను సమర్పించాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలపై ఏవైనా సందేహాలుంటే రిటర్నింగ్ అధికారి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో, కామారెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ , అకౌంట్స్ విభాగం సిబ్బంది, తహసీల్దార్ కామారెడ్డి లతో పాటు పోటీ చేసే అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు అభివృద్ధికి సింహం గర్జన ఏఐఎఫ్‌బీతో కొత్త రాజకీయ దిశ

– సింహం గుర్తుతో అభివృద్ధి సంత, రోడ్డు విస్తరణ బాధితులే ప్రధాన లక్ష్యం

– మాజీ ఏఎంసీ ఛైర్మన్ గౌని బుచ్చా రెడ్డి




వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక):

పెబ్బేరు పట్టణంపై, రాజకీయాలపై పూర్తి అనుభవం ఉన్న వారినే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) పార్టీ అభ్యర్థులుగా నిలబెట్టామని మాజీ ఏఎంసీ ఛైర్మన్ గౌని బుచ్చా రెడ్డి తెలిపారు. పెబ్బేరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. రాబోయే పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల్లో ఏఐఎఫ్‌బీ పార్టీ తరఫున ఆరుగురు అభ్యర్థులు బరిలోకి దిగుతున్నారని తెలిపారు. 4వ వార్డు నుంచి జయశ్రీ, 5వ వార్డు నుంచి శ్యామలమ్మ, 7వ వార్డు నుంచి సురేష్, 8వ వార్డుకు గౌని బుచ్చా రెడ్డి, 11వ వార్డుకు ఫరీదా బేగం, 12వ వార్డులో మేకల సుమతి పోటీలో ఉన్నారని వెల్లడించారు. పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కొత్త రూపం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గతంలో సర్పంచిగా పని చేసిన అనుభవంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని, మున్సిపల్ ఛైర్మన్ సీటును కూడా తమ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణానికి ప్రధాన ఆదాయ వనరైన సంత అంశంపై ఆయన మాట్లాడారు. సరైన ప్రణాళిక లేకుండా అనవసర ఆలోచనలతో సంత సమస్యను కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. సంత లేకపోతే పెబ్బేరు అభివృద్ధి శూన్యమని, ఏ పరిస్థితిలోనైనా సంత పెబ్బేరుకే చెందాలని స్పష్టం చేశారు. సంత స్థలం ఎండోమెంట్ శాఖకు చెందినదైతే మున్సిపాలిటీ లీజుకు తీసుకొని నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవేళ వ్యక్తిగత భూమి అయితే, భూమి యజమానులతో చర్చించి సంతను పెబ్బేరులోనే కొనసాగించే బాధ్యత ప్రజా ప్రతినిధులందరిపై ఉందని పేర్కొన్నారు. అదే విధంగా పెబ్బేరు ఔటర్ రింగ్ రోడ్డు, వనపర్తి రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు మా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మా పార్టీకి దుర్గమ్మ తల్లి వాహనమైన సింహం గుర్తు తమకు రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు గౌని బుచ్చా రెడ్డి అన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అందాలి





- సామాజిక న్యాయ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా: ప్రతినిధి ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, హక్కులు అందేలా సామాజిక న్యాయం చేరాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సామాజిక న్యాయ దినోత్సవం (సోషల్ జస్టిస్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి కలెక్టర్ సామాజిక న్యాయ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం వంటి అంశాల పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడికి సమ న్యాయం అందే విధంగా వ్యవస్థ పనిచేయాలన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ పరిరక్షణ మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని పేర్కొన్నారు. సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఉపన్యాసాలు ఇవ్వగా, పలు పోటీలు నిర్వహించారు. వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్, అధికారులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వసతిగృహాల్లో సౌకర్యాల పర్యవేక్షణకు రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్‌పై కలెక్టర్ అధికారులకు వివరించారు. తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు వసతిగృహాలను సందర్శించినప్పుడు అక్కడి సదుపాయాల వివరాలను ఫోటోలతో సహా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ యాప్ ద్వారా వసతిగృహాల సమగ్ర సమాచారం సులభంగా సేకరించడంతో పాటు, సదుపాయాల మెరుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. ప్రస్తుతం ఈ యాప్‌ను జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని, ఇది విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. యాప్ వినియోగంలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా లేదా సూచనలు ఉన్నా వెంటనే తెలియజేయాలని అధికారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు బిజెపితోనే సాధ్యం- డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధవారం రోజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి 22 ఎస్సీ జనరల్ స్థానంలో మైసి శోభన్ ని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..నీళ్లు నిధులు నియామకాలనే అనే నినాదంతో తెచ్చుకున్న బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత ఈ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలదని అన్నారు.ఈ రెండు పార్టీలు కూడా ప్రజలను మభ్యపెడుతూ మోసపూరితమైన హామీలు ఇస్తూ పబ్బం గడుపుతున్నారని ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇచ్చిన హామీలు కూడా అన్ని నెరవేర్చి ఓటు అడగాలాన్నారు.గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బందు,డబుల్ బెడ్రూంలు ఇంటికో ఉద్యోగం అని మోసం చేసి పది సంవత్సరాలు దొరల పాలన చేశారు,ఆ తర్వాత ప్రజా ప్రభుత్వమని అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందికి గురి చేస్తూ ఇచ్చిన 420 హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అందుకే ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా



ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,బిజెపి సీనియర్ నాయకులు కూనమళ్ళ పృథ్వీరాజ్ ,వనపర్తి మల్లయ్య ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంకదువ్వ రంజిత్ ,బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి అచ్చ దయాకర్,జిల్లా ఉపాధ్యక్షులు పల్లికొండా శ్రీను,నల్లబెల్లి మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి,మురికి మనోహర్, తిమ్మాపురం శివ జిల్లా&నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉండే సిపిఎంను గెలిపించండి

- మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి.
- చింతలపూడి శ్రావణి గెలుపు కోసం విస్తృతంగా ఇంటింటి ప్రచారం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4

నిరంతరం ప్రజలకు అండగా ఉండే సిపిఎం పార్టీని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు, బుధవారం నాడు 21 వ వార్డులో కాంగ్రెస్ బలపరచిన సిపిఎం పార్టీ అభ్యర్థిని చింతలపూడి శ్రావణి గెలుపును కాంక్షిస్తూ సుందరయ్య నగర్ లో ఇంటింటి ప్రచారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు, ఈ ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ తరఫున అమరజీవి కాసాని అయిలయ్య ఉద్యమ సహచరులు చింతలపూడి సత్యం, రామారావు కుటుంబం నుంచి విద్యావంతురాలైన చింతలపూడి శ్రావణి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీలో ఉందన్నారు, సుజాతనగర్ ఉమ్మడి పంచాయితీలో 37 సంవత్సరాలు నీతి, నిజాయితీగా సుపరిపాలన అందించిన చరిత్ర సిపిఎం పార్టీకుందన్నారు, కొత్తగూడెం కార్పొరేషన్ మొదటి ఎన్నికల్లో సిపిఎం పార్టీని గెలిపించి పాలకవర్గంలో ప్రజల తరపున పోరాడే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు, ఈ ప్రచారంలో అభ్యర్థిని చింతలపూడి శ్రావణి,సిపిఎం యాసా నరేష్మండల కార్యదర్శి వీర్ల రమేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు నర్రా శివరామకృష్ణ కాట్రాల తిరుపతిరావు నల్లగొపు పుల్లయ్య ఉడుగుల శ్రీకాంత్ చింతలపూడి కృష్ణ



సిరిగిరి మురళి బాలు భద్రమ్మ ఉగ్గం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాల పై పోలీసుల దాడులు

- బెల్లం పానకం ధ్వంసం పలువురి పై కేసులు నమోదు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 04. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం కార్లయి గ్రామంలో అక్రమంగా గుడుంబా సారాను తయారు చేసి, విక్రయిస్తున్న స్థావరాలపై కొత్తగూడ ఎస్ఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక దాడులు నిర్వహించారు. గ్రామంలో గుడుంబా సారాకు వినియోగించే బెల్లం పానకాన్ని పోలీసులు గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో అక్రమ మద్యం తయారీలో పాల్గొన్న పలువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. గ్రామాల్లో గుడుంబా సారా వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని, ముఖ్యంగా యువతను మత్తు వైపు నడిపిస్తున్న ఈ అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రాజ్ కుమార్ హెచ్చరించారు. గుడుంబా తయారీ, విక్రయాలపై సమాచారం అందించిన వారికి గోప్యత కల్పిస్తామని ఆయన తెలిపారు. కొత్తగూడ మండలం లో అక్రమ మద్యంపై పూర్తిస్థాయిలో అణిచివేత చర్యలు కొనసాగుతాయని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.

# దేవాలయం భూమి సర్వే నిర్వహించారు

- సర్వే పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది



భిక్కనూరు ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సిద్ధరామేశ్వర స్వామి దేవాలయం సంబంధించిన సర్వే నంబర్1070 లో మొత్తం భూమి14, ఎకరాల 16 గుంటలు కలదు,దేవాలయంకు 4 ఏకరాల భూమి ఉన్నటువంటి స్థలం నిర్ధారణ కావలసి ఉన్నది దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది, ఇట్టి సర్వేలో నిజామాబాద్ జిల్లా సర్వే విభాగం అధికారులు ఏ,డి శ్రీనివాస్ మాట్లాడుతు పూర్తి వివరాలు నివేదిక రూపంలో ఒక వారం లోపల తెలియజేస్తాము అని పేర్కొన్నారు, ఈ క్రమంలో భిక్కనూరు మండల సర్వేయర్ ప్రవీణ్ కుమార్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య,జి,పి,ఓ,రమేష్, అలయ ఈవో శ్రీధర్, ఆలయ వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, సంబంధిత భూమి పట్టాదారులు పాల్గొన్నారు.

## వల్లపు దాసు సాయి కుమార్ సిపిఎం అభ్యర్థి నీ అధిక మెజార్టీతో గెలిపించండి



తెలంగాణ పత్రిక సూర్యాపేట ఫిబ్రవరి 4

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం సూర్యాపేట మున్సిపల్ 24వ వార్డు అభ్యర్థి వల్లపు దాసు సాయి కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఓటర్లను కోరారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో సిపిఎం అభ్యర్థి వల్లపు దాసు సాయికుమార్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట వన్ టౌన్ పరిధిలో కార్మికులు, సంఘటిత అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గత 20 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసిన కార్మిక నాయకుడు సాయికుమార్ అన్నారు. సాయికుమార్ గెలిస్తే 24వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని అన్నారు. అవినీతి రహిత పాలన కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పనిచేసే కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపిస్తే ప్రజా సమస్యలను మున్సిపల్ కౌన్సిల్‌లో గల మెత్తుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 24వ వార్డు అభ్యర్థి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మద్దెల జ్యోతి, పట్టణ కమిటీ సభ్యులు షేక్ సైదులు, నాయకులు ఆశాలు, కవిత, మంజుల, రేణుక పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్



చిలుకూరు ఫిబ్రవరి 04: ( తెలంగాణ పత్రిక )

మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ లాల తండ్రి యాకోబు ఆలీ బుధవారం తన ఆటోలో ప్రయాణించిన వ్యక్తి పొరపాటున వదిలేసిన నగదు బ్యాగును తిరిగి తీసుకెళ్ళి చిలుకూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై హనుమాన్ నాయక్ కి ఆ బ్యాగును అప్పగించారు, ఎస్సై వెంటనే బాధితురాలు అయిన షేక్ జమీల అడ్రస్సు కనుక్కొని ఆమెను పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఆమె హ్యాండ్ బ్యాగ్ ను ఆమెకు అప్పగించారు, ఆ బ్యాగులో సుమారు రూ 21000, రూపాయల నగదు ఉన్నాయి, నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ షేక్ లాలానిఎస్ఐ పోలీస్ సిబ్బంది అభినందించారు,

## కామారెడ్డి జిల్లాలో 447 మంది అభ్యర్థుల పోటీ




కామారెడ్డి ,ఫిబ్రవరి 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 447 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుందలో పోటీలో ఉన్న అభ్యర్థులను పరిశీలిస్తే. కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఖరారైంది. ఈ మేరకు అధికారులు వివరాలు వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రధాన పార్టీల నుంచి పలువురు అభ్యర్థులను ఉపసంహరించేలా చేశారు. రాజకీయ పార్టీల నాయకులు మాత్రమే కాకుండా స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో మొత్తం 1005 నామినేషన్లు దాఖలు కాగాసగానికి పైగా నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలోని 92 వార్డులలో 447 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

## కామారెడ్డికలెక్టరేట్ లో మున్సిపల్ ఎన్నికల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

కామారెడ్డి ,ఫిబ్రవరి 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా సమీకృత కామారెడ్డిజిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అదనపు ఎన్నికల అధికారి,అదనపు కలెక్టర్ మధు మోహన్ తెలిపారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 91 99087 12421 కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని, కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలిస్తూ, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## ఇబ్రహీంపట్నం మండలంలో కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక ):



ఇబ్రహీంపట్నం మండల పరిధి పెత్తుల్ల గ్రామ శివారులో ప్రైవేట్ కంపెనీ లోని వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో చెత్త కుప్పలుగా ఏర్పాటు చేసి నిత్యం కాల్చు తూ ఉన్నారు. రాష్ట్రంలో బహిరంగం గా చెత్త కాల్చడం నిషేధం. గత సంవత్సరం లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పోస్టర్ కూడా విడుదల చేశారు. బహిరంగంగా చెత్త పడవేసిన జరిమానా విధించాలని చట్టం ఉన్నప్పటికీ ఇంకా అక్కడక్కడ గ్రామాల్లో మండలాల్లో చెత్త కాల్చుతూనే ఉన్నారు.గ్రామంలోని ప్రధాన రోడ్డు అయినా గ్రామ కార్యదర్శి పట్టనట్టు ఉన్నారని గ్రామస్తులు వాపోతున్నారు.చెత్త ప్లాస్టిక్ కాల్చడం వల్ల గాలిలోని నాణ్యత లోపిస్తుందని పలు పరిశోధన సంస్థలు వెల్లడించిన విషయం తెలిసిందే. చెత్త కాల్చడం వల్ల శ్వాస కోశ సంబంధిత సమస్యలు ఎదురవు తాయని, క్యాన్సర్‌కు కారణం కూడా అవుతుందని బహిరంగంగా చెత్త కాల్చడం ప్రభుత్వం నిషేధించింది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సంబంధిత వ్యక్తుల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గుంజేడు ముసలమ్మ ఆలయ ఈవోగా అనిల్ బాధ్యతల స్వీకరణ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి చెందిన, శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ ఈవో శేషగిరి నేడు ఉద్యోగ విరమణ చేశారు. గత కొంతకాలంగా ఆలయ అభివృద్ధి, నిర్వహణ బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వహించి, నేడు పదవీ విరమణ సందర్భంగా ఆలయ సిబ్బంది అదేవిధంగా అర్చకులు ఆయన సేవలను కొనియాడారు. ఆయన స్థానంలో నూతన కార్యనిర్వహణాధికారిగా వరంగల్‌కు చెందిన యం. అనిల్ నియమితులయ్యారు. ఈ రోజు ఆయన అధికారికంగా ఆలయ ఈవోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన ఈవో అనిల్ పేర్కొన్నారు.

## రైల్వే లైన్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

- క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక

కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను గడువులోగా పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు.నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్సులో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, రైల్వే, ఫారెస్ట్ శాఖ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ స్కూల్‌కు ప్రతిష్టాత్మక సన్మానం

- సర్.సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డులకు విద్యార్థుల ఎంపిక

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 4(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ స్కూల్ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన సర్ సి వి రామన్ యంగ్ జీనియస్ అవార్డులకు ఎంపిక కావడం జరిగింది అని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా పాఠశాల ప్రిన్సిపాల్ కవిత రెడ్డి ఈ అవార్డుల్లో ప్రత్యేకంగా ప్రదానం చేసే గురుబ్రహ్మ అవార్డుకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యే, నటుడు శ్రీకాంత్, శివాజీ రాజా సుచిర్ ఇండియా అధ్యక్షులు లయన్ కిరణ్ తదితర ప్రముఖులు పాల్గొని ప్రిన్సిపాల్ కవిత రెడ్డిని ఘనంగా సన్మానించి షీల్డులను అందజేశారు. అలాగే డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ స్కూల్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా పాఠశాలకు ప్రత్యేకంగా మెమెంటోలు అందజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ కవిత రెడ్డి తెలిపారు ఈ విజయాలపై పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# వ్యయ పరిశీలకుల తనిఖీకి పూర్తి ఖర్చుల రికార్డులతో హాజరు కావాలి

- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్

సంగారెడ్డి ఫిబ్రవరి 04 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి





మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులకు సంబంధించిన ప్రతి రూపాయిని నిబంధనల మేరకు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అభ్యర్థులు లేదా వారి అధికారిక ప్రతినిధులు ఎన్నికల ఖర్చుల పై నిర్వహించే పరిశీలనకు మూడు సార్లు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గుమ్మడిదల, గడ్డపోతారం, ఇంద్రేశం, ఇస్నాపూర్, సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, ఆందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్ మరియు జిన్నారం మున్సిపాలిటీలకు సంబంధించిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను మొదటి విడత ఫిబ్రవరి 5న, రెండవ విడత ఫిబ్రవరి 7న, మూడవ విడత ఫిబ్రవరి 9న పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పరిశీలన ఆయా తేదీలలో సంబంధిత మున్సిపల్ కార్యాలయాలలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల మధ్య నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు, బిల్లులు, వోచర్లు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థికి అనుమతించబడిన గరిష్ట వ్యయ పరిమితి రూ.1,00,000( ఒక లక్ష ) మాత్రమేనని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఖచ్చితంగా తమ ఖర్చుల ఖాతాలో నమోదు చేయాలని స్పష్టం చేశారు.

# జిల్లా లో ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం

- డిఆర్ఓ భుజంగరావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 04 ఫిబ్రవరి




అసమానతలకు,వివక్ష లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యమని డిఆర్ఓ భుజంగరావు అన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి అద్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఆర్ఓ భుజంగరావు పాల్గొన్నారు. ముందుగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ ను చేపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వివక్షలు అసమానతలు వర్గాభేదలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాద్యతలు అందరికి అందాలని, బలహీన వర్గాలకు సమన అవకాశాలు ఇవ్వాలని, సామాజిక న్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ఈ అంశం పై అందరికి అవగాహన కల్పించాలని కోరారు.

# ప్రతి విద్యార్థి పై దృష్టి సారించాలి..100 శాతం ఫలితాలు రావాలి

- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- ప్రతి రోజూ స్లిప్ టెస్ట్ పెట్టాలి.. దాని పై సమీక్ష చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, తెలంగాణ పత్రిక



పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల హెచ్ఎంలు, బాధ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డీఈఓ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలోప్రభుత్వ స్కూల్స్, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మొత్తం 4,405మంది విద్యార్థులు చదువుతున్నారని, మార్చి 14 వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గత ఏడాది అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు.. ఎందరు పాస్ అయ్యారు.. ఎందరు ఫెయిల్ అయ్యారు.. దానికి కారణాలు ఏంటో అనే అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన దశ అని అన్నారు. ఈ దశలో చిన్న నిర్లక్ష్యం కూడా విద్యార్థుల జీవితంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను పూర్తిగా అర్థం చేసుకుని అంకితభావంతో పని చేయాలని సూచించారు.ప్రతి పాఠశాలలో విద్యార్థులను సామర్థ్యాల ఆధారంగా విభజించి, బలమైన విద్యార్థులు, సగటు విద్యార్థులు, వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, రోజువారీగా అదనపు బోధన తరగతులు, రిమీడియల్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు. రేపటి నుంచి పరీక్షల వరకు రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి పరీక్షల వరకు నిరంతర శిక్షణ అందించాలని పేర్కొన్నారు.పరీక్షల భయాన్ని విద్యార్థుల నుంచి తొలగించేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సాహకరంగా వ్యవహరించాలని అన్నారు. మోడల్ ప్రశ్నాపత్రాలు, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలతో విద్యార్థులకు విస్తృతంగా అభ్యాసం చేయించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని సమీక్షించి, మార్కుల్లో మెరుగుదల కనిపించని చోట తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరంతరం గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా మాట్లాడి, విద్యార్థులను పాఠశాలకు పంపేలా అవగాహన కల్పించాలని సూచించారు.విద్యార్థుల చదువు, ప్రగతి, లోపాలపై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అందరి సహకారంతో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు.జిల్లాలోని ప్రతి పాఠశాల ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని, ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలని, అవసరమైన మార్గనిర్దేశనం అందించాలని ఆదేశించారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.

### ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేయించాలి

జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర విద్యార్థులతో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేయించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి స్కూల్ లో ఎందరు విద్యార్థులు అర్హత కలిగి ఉన్నారో చూడాలని, వారికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు, బ్యాంక్ ఖాతాలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల నుంచి వచ్చేలా, ఆన్లైన్లో అప్లై చేసేలా ప్రతి స్కూల్ నుంచి ఒక ఉపాధ్యాయుడికి బాధ్యత అప్పగించి పనిని పూర్తి చేయించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏ ఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎంఈఓలు, డీసీఓలు, ప్రిన్సిపాల్ లు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్ల పై వేములవాడ ఏ ఎస్ పి సమీక్ష





వేములవాడ, ఫిబ్రవరి,04, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న మహాశివ రాత్రి జాతర ఏర్పాట్లను వేములవాడ ఏ ఎస్ పి శ్రీ రుత్విక్ సాయి ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్లేస్‌లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను ఆయన వివిధ ప్రదేశాల్లో పరిశీలించారు.అనంతరం ప్రోటోకాల్ కార్యాలయంలో ఆలయంలో శివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఎస్ పి తో పాటు ఆలయ ఈవో ఎల్. రమాదేవి, ఈఈ శ్రీ రాజేష్,వేములవాడ పట్టణ సీఐ శ్రీ వీరప్రసాద్ ,ఆలయానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఏ ఎస్ పి రుత్విక్ సాయి ఐపీఎస్ అధికారులకు సూచించారు.

# అసమానతలు లేని తెలంగాణ నిర్మాణం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 04 ఫిబ్రవరి

వివక్ష, అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఏడు పాయల హరిత హోటల్ లో బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్,లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్మాట్లాడుతూ.. సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరణలో



పెట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఆర్ డి ఓ రమాదేవి,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెద్దపల్లి మున్సిపాలిటీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఐటీ పార్కు.
- పట్టణంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం.
- ప్రభుత్వంలో ఉన్న పార్టీకి మున్సిపల్ లో గెలిస్తే పట్టణం మరింత అభివృద్ధి జరుగుతుంది.
- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 04 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కలిసి స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ. బి.ఆర్.ఎస్ హయంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విచ్చిన్నం చేసిన కూడా కాంగ్రెస్ పార్టీ దాన్ని గాడిలో పెట్టి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకెళ్తున్నాం. బి.ఆర్.ఎస్ 10 ఏళ్ల పరిపాలనలో పట్టణాలను, పల్లెలను గాలికొదిలేసారు అని అన్నారు. ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు అని ఎన్నికలు వస్తె అడ్డగోలుగా మాటలు చెప్పే పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ మరియు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి పెద్దపల్లి జిల్లాకు నిధులు కేటాయించలేదని పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాం అని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో



నూతనంగా ఐటీ పార్కును మంజూరు చేస్తామని గత బి.ఆర్.ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్ లను అరకొరగా కట్టి లబ్ధిదారులకు అందించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత డబుల్ బెడ్ రూం లకు మౌలిక సదుపాయాలు కల్పించి అందించిన ఘనత మీ ఎమ్మెల్యే విజయరమణ రావు దేనని అన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల వనదుర్గ మహా శివరాత్రి జాతర నిర్వహించాలి





- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.
- అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లు

మెదక్ జిల్లా ప్రతినిధి (ఏడుపాయల)(తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి -04

ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , డీఎస్పీ ప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల హరిత హోటల్ నందు రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు.ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలన అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మత్స్య శాఖ ఆధ్వర్యంలో

150మంది గజ ఈతగాళ్లు2 ఫైర్ డిపార్ట్మెంట్ ద్వారా అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం అందుబాటులో ఉంచుతున్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 5 ప్రదేశాలలో క్యాంప్ లు, నాలుగు 108 అంబులెన్సు లు,లక్ష వో ఆర్ ఎస్ ప్యాకెట్ లు, మందులు, అంత్యవసర మందులు,28 మంది డాక్టర్లు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ 4, 80 మంది ఆయుష్ డాక్టర్లు, ఏఎన్ఎంలు100, ఇతర వైద్య సిబ్బంది మొత్తం 300 మంది పనిచేస్తారని తెలిపారు.
ఆర్టీసీ ద్వారా ప్రతి రోజు వివిధ రూట్లలో 140 బస్సులు మూడు రోజుల పాటు మొత్తం 420 బస్సులు నడుస్తాయని తెలిపారు.
టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు తిరుగుతాయి తెలిపారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు

మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల సమన్వయంతో 144 నల్లాలు, 45 మంది మానిటరింగ్ చేస్తారని,400 మంది కార్మికులు,498 మరుగు దొడ్లు, వాటర్ ట్యాంకర్లు 40, ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా పంచాయతీ శాఖ ద్వారా 18 మంది సెక్టార్ అధికారులు,180 మంది పంచాయతీ కార్యదర్శులు,640 మంది మల్టీ పర్పస్ కార్మికులు,రెండు షిఫ్టులో పని చేయనున్నారు .13 తేదీ నుంచి 18 వ తేదీ వరకు పనులు చేయనున్నారు. డస్ట్ బిన్స్, బ్లీచింగ్ పౌడర్, పాగింగ్ చేయనున్నారు.

పోలీసు బందోబస్తు

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 04 డీఎస్పీలు, 23 మంది సీఐలు, 80మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 250 మంది కానిస్టేబుళ్లు, 84 మంది మహిళా కానిస్టేబుళ్లు, 234 మంది హోంగార్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 829 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, నాగ్సన్పల్లి సర్పంచ్ సుశీల, ఆలయ కార్య నిర్వహణ అధికారి, వీరేశం, తాసిల్దార్ సతీష్ కుమార్, కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస చారి వివిధ శాఖల జిల్లా అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 15 సంవత్సరాలు పాలనోలో ఉన్న కూడా అభివృద్ధి శూన్యం

- రోజురోజుకు ప్రజల ఆదరణ పెంచుకుంటున్న సర్వి వెంకన్న
- బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన రెండో వార్డ్ అభ్యర్థి సర్వి వెంకన్న




పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలోని 2వ వార్డులో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సర్వి వెంకన్న ప్రజల ముందుకు స్పష్టమైన అభివృద్ధి నినాదంతో దూసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా రెండోవ వార్డ్ అభ్యర్థి సర్వి వెంకన్న మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గత 15 సంవత్సరాలుగా పదవులు అనుభవించిన కూడా అభివృద్ధి అంటే ఏంటో కూడా తెలియకుండా ప్రజలను మోసం చేశారని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. పదవులు మాత్రమే అనుభవించి వార్డు అభివృద్ధిని పూర్తిగా మరిచారని ఆరోపించారు. రెండో వార్డ్ అభివృద్ధి కోసం ముందుకు వస్తున్న నన్ను ఆదరించి ఈ సారి నాకు అవకాశం ఇవ్వండిడ అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాను అంటూ సర్వి వెంకన్న ప్రజలను కోరారు. రెండో వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. 2వ వార్డులో ప్రజలకు నిజమైన అభివృద్ధి కావాలంటే మాటలతో కాదు, పనులతో చూపించే నాయకుడిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్‌లో శివస్వాముల శోభయాత్ర; ఎస్సై హిమబిందు గారికి వినతి పత్రం అందజేత



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 4 ఫిబ్రవరి 2026

మండల కేంద్రంలో ఈరోజు సాయంత్రం 4 గంటలకు శివస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ శోభయాత్రకు, అలాగే ఈ నెల 8వ తేదీ (ఆదివారం) జరిగే శివస్వాముల ఇరుముడి కార్యక్రమానికి శ్రీ ఆది బసవేశ్వర స్వామి ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. ఈ కార్యక్రమాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు శ్రీరంగాపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ హిమబిందు గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా ఇరుముడి సమయంలో వెంకటాపురం గ్రామం నుండి శ్రీరంగాపూర్ వైపు వచ్చే వాహనాలను మళ్లించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహకరించాలని వారు పోలీసు శాఖను కోరారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన



భిక్కనూరు ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య మాట్లాడుతు మానవ జీవనశైలి మార్పుల వల్ల క్యాన్సర్ ముప్పు మానవాళికి పెను ప్రమాదం కాగలదని పేర్కొన్నారు, ఆరోగ్యకర జీవనాన్ని గడపాలని ఆరోగ్యకరమైన ఆహారాన్ని భుజించాలని ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువులలో వేడి పదార్థాలు, తిను బండారాలు ప్యాకింగ్ చేసుకోకుండా వాటిని వాడకుండా చూడడం వల్ల క్యాన్సర్ ను ఎదుర్కోవచ్చని తెలిపారు, పొగాకు ధూమపానం ఖైని గుట్కా వీటిని వాడడం వల్ల గొంతు క్యాన్సర్లు ప్రబలుతున్నట్లు తెలిపారు, వీటిని వాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,ఈ క్రమంలో భిక్కనూరు సబ్ సెంటర్లో శ్యామల, మంజుల, మాధవి, యాదమ్మ, హేమలత, పూజ ,స్వరూప ప్రశాంత్, యశోద, ఆశా కార్యకర్తలు సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి షాక్ హస్తం గూటికి సత్యం



చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని బిజెపి పార్టీకి చెందిన పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి బుధవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి ,మొగుదాల దశరథ, కోయిగూర శంకర్,మొగుదాల శేఖర్, ప్రశాంత్,మొగుదాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మక్త భూపతిపూర్ గ్రామం అభివృద్ధిలో పరుగు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 04



మెదక్ మండలంలోని మక్త భూపతిపూర్ గ్రామంలో బుధవారం 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణం పనులకు భూమి పూజ, 10 లక్షల రూపాయలతో గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి 6 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా ఈ పనులన్నింటికీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులతో కలిసి మార్కింగ్ వేసి ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము పవన్ కుమార్, పంచాయితీ రాజ్ ఏ ఈ శ్రీకాంత్, ఐకెపి సి సి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణంలోని 35. వార్డ్ కౌన్సిలర్ మొదటి రోజు ప్రచారం చేస్తున్న పద్మ జ శరత్ రెడ్డి



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 4.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 35 వ వార్డు కౌన్సిలర్ గా మాజీ చైర్మన్ తూము పద్మశారత్ రెడ్డి తన మొదటి రోజు ప్రచారాన్ని ప్రారంభించారు ఇట్టి మొదటి రోజు ప్రచారంలో ఓటర్లతో మాట్లాడుతూ తను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అని దయచేసి నన్ను గెలిపించండి అని వార్డులో ఉన్న సమస్యలను నేను తీర్చుతానని గతంలో చైర్మన్గా చేసిన అనుభవం ఉంది కాబట్టి దయచేసి నన్ను ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు మొదటి రోజు ప్రచారంలో చెప్పుకుంటూ తిరగడం జరిగింది ఇట్టి మొదటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# బోధన్ మండలంలోని పేకాట స్థావరాల పై పోలీసుల దాడి...



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 4.

బోధన్ మండలం అందాపూర్ గ్రామంలో నేడు సాయంకాలం సమయంలో లిగౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ., గారి ఆదేశాల మేరకు జజూ ఏ.సీ.పీ ఇంచార్జ్ శ్రీ మస్తాన్ ఆలి గారి సూచనల మేరకు ఇన్స్పెక్టర్ డి.సాయినాథ్ , ఎస్.ఐ విఠల్ మరియు సిబ్బందితో కలిసి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అందాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరం పై CCS టీం మెరుపు దాడి చేసి 7 మంది పేకాట రాయుళు ళ్ళ ను వారి వద్ద నుండి 5,250 రూపాయలు నగదు, (8) సెల్ ఫోన్స్ లను మరియు మోటార్ సైకిల్స్ – 4 లను స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం బోధన్ మండలం పోలీస్ స్టేషన్ SHO గారికి అప్పగించడ మైనది

# సంగారెడ్డి పట్టణ అభివృద్ధి 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా అభ్యర్థి శ్రీమతి తుపాజీ వీణ హరీష్

సంగారెడ్డి ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి పట్టణంలోని 21వ వార్డులో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్న 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీమతి తోపాజీ వీణ గారికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన. ఇలాంటప్పుడు 21వ వార్డు సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు వస్తున్నాను అనే నినాదంతో ఆమె ముందుకు రావడం అలాగే తోపాజి అనంత కిషన్ వారికి సపోర్ట్ చేయడం సంగారెడ్డిలో వింత ప్రచారంగా మారింది. ప్రతి విషయంలోనూ ముందడుగు వేసి తొపాజి గారికి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గట్టి బలమైన బోటి వస్తుందని అనుకుంటున్నారు. ఇలాంటప్పుడు జగ్గారెడ్డి గారి సహకారంతో శ్రీమతి తోపాజీ వీణ హరీష్ గారికి కాంగ్రెస్ తరపున టికెట్ ఇవ్వడం పట్ల అందరూ భీమ వ్యక్తం చేశారు. పట్టణంలో పేరు ఉన్నటువంటి తోపాజీ అనంత కిషన్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ నాలాంటి అప్పుడు ఆయననే గెలిపించాలని ఈరోజు వాడు మొత్తం ఇంటింటా గడపగడప తిరిగి ఓటు వేయాలని అడిగారు. శ్రీ వాసవి దేవాలయంలో ఆయన ఉంటేనే మనిషి జరుగుతుందని తెలపడం జరిగినది ఇలాంటి అప్పుడు ఎండకాలం వస్తుందంటే ఆయన ట్యాంక్ కలర్ తో ప్రతి వాడుకు ఏ వార్డుకైతే నీళ్లు లేవు ఆ వాడుకు నీరు అందించే విషయంలో వెనుకంజ వేయకుండా ట్యాంకర్ అని పెట్టి మంచినీటిని అందించడం జరుగుతుంది. ఇప్పుడు అలాంటి విషయాలు కాకుండా ప్రతివాడులోనూ బోర్లు వేయించి నలలు ఇప్పించి మరియు డ్రైనేజీ వ్యవస్థను సరిదిద్దామని ఆయన తెలిపారు. గల్లీలలో




రోడ్ల మరమ్మతులు మరియు రోడ్లు లేని గల్లీలో కొత్త సిసి రోడ్లు వేపించడం జరుగుతుందని తెలిపారు. ప్రతినిత్యం 20 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో కష్టపడుతున్న ఇలాంటి అప్పుడు పట్టణానికి మంచి పనులు చేస్తే గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు కి ఒక లక్ష్యం ఉంటుంది కాబట్టి అలాంటప్పుడు ప్రతి మహిళలు ప్రతి పౌరుడు చెయ్యి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ జిందాబాద్ అంటూ తిరగడం జరిగినది. గల్లి గల్లి లో తిరిగి కాంగ్రెస్ ఓటును వేయాలని అభ్యర్థించడం జరిగినది.

# బోధన్లో ఏసి పి కార్యాలయం సందర్శించిన సిపి సాయి చైతన్య

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. ఫిబ్రవరి. 4.

బోధన్ ఎ.సి.పి కార్యాలయాన్ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ నేడు గౌరవనీయులైన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., గారు బోధన్ ఎ.సి.పి కార్యాలయాని పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా

1) ప్రస్తుతం ఎన్నికలు సజావుగా నిర్వహణకు అన్ని ముందస్తూ ఏర్పాట్లు చేయాలని , పాత నేరస్తులను గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. 2) ప్రతీ పోలింగ్ స్టేషన్ను సిబ్బంది కనీస వసతులు కల్పించే విధంగా చూడాలని 3) ఎ.సి.పి కార్యాలయంలోని రికార్డులు , అండర్ ఇన్వేస్టిగేషన్ కేసులపై విపులంగా తనిఖీలు చేసి ప్రతీ కేసుకి ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏర్పాటు చేసి నాన్యమైన ధర్యాప్తు చేయాలని సూచించారు. 4) సబ్ డివిజన్ పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్ లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని , ప్రతీ ధరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ఫిర్యాదు దారునికి ఒక కాపీ ఇచ్చి సంతకము తీసుకోవాలని. అలానే సంబంధిత రిజిస్టర్లో కూడా నమోదు చేయాలని సూచించారు. 5) సబ్ డివిజన్లోని అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ అవగాహన పాఠశాలలు మరియు కళాశాలలలో సోషల్ మీడియా ద్వారా అవగాహణ నిర్వహించాలని 6) విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలు తీర్చేవిధంగా పనిచేయాలని , సరిహద్దు ప్రాంతాల్లో పరస్పర సమన్వయం బలపర్చుకోవాలని తెలిపారు. 7) ట్రాఫిక్ నియత్రణకు ప్రధాన ప్రదేశాల్లో నిరంతరం నిర్వహించాలని , రోడ్ ప్రమాదాల నివారణకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని యువతలో ఆన్లైన్ బెట్టింగ్,గేమింగ్ పై అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని



అన్నారు. 8) సబ్ డివిజన్ పరిధిలని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాల ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. 9) సబ్ డివిజన్ లోని అన్నీ పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఎప్పుడు హెడ్ క్వార్టర్స్ యందు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని , ప్రతీ 6 నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేసుకోవాలని, ద్విచక్రవాహణం నడిపే సమయంలో హెల్మేటు తప్పనిసరిగ్గా ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి. శ్రీ పి. శ్రీనివాస్ , బోధన్ ఎస్.హెచ్.ఓ శ్రీ వెంకట్ నారాయణ, బోధన్ రూరల్ సి.ఐ శ్రీ డి. విజయ్ బాబు , రుద్రూర్ సి.ఐ శ్రీ ఆర్. కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మెదక్ మున్సిపాలిటీకి చేసిందేమీ లేదని

- మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం
- రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి

మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక):

మెదక్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి వార్డు కాంటెస్ట్ అభ్యర్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వం మెదక్ మున్సిపాలిటీకి చేసిందేమీ లేదని విమర్శించారు. నిధులు, నియామకాల విషయంలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిందని తెలిపారు. గత ప్రభుత్వం లక్షల కోట్లు వెనకేసుకున్నదే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. మెదక్ మున్సిపాలిటీలో అన్ని వార్డు సభ్యులు కలిసికట్టుగా పనిచేసి బల్దియాపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అభ్యర్థులు ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడితేనే ఫలితాలు అనుకూలంగా వస్తాయని అన్నారు. మెదక్ ప్రజలు ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారని మంత్రి ప్రశంసించారు.అనంతరం మెదక్ పట్టణంలోని కాంగ్రెస్ అభ్యర్థులకు దిశానిర్దేశం చేయడంతో పాటు 30వ వార్డు



కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే పట్టణంలోని 14వ వార్డులో పర్యటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే మహినంపల్లి రోహిత్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెంకటేశ్వర విద్యాలయం 33 వ వార్షికోత్సవం

మోతె , ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక



బుధవారం మండల పరిధిలోని మామిళ్ళ గూడెం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర విద్యానిలయం తన 33వ వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా విద్యాసంస్థ అధినేత ఎండి జానిమియా మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా మా విద్యాసంస్థను విజయవంతంగా నడుపుతు న్నామంటే దీనికి కారణం ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు అని మాకు సహకరించిన అన్ని సామాజిక వర్గ ప్రజలు అని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూన్నా మని అన్నారు వారు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల కాలంలో ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితమైన నాణ్యమైన విద్యను బోధించడం జరిగింది అని తెలియజేశారు మా పాఠశాల లో గురుకుల నవోదయ సైనిక్ పాఠశాల లకు ఎంతోమందికి కోచింగ్న్ అందించి వారికి సీట్లు తెప్పించడం జరిగింది వారిని ఉన్నత విద్యను అభ్యసించేలా చేయడం జరిగిందన్నారు రాబోయే రోజుల్లో కూడా మా పాఠశాలకు ప్రజలందరూ సహకరించి గత 33 సంవత్సరాలు ఏ విధంగా అయితే మా పాఠశాలను ఆదరించారో అదేవిధంగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను మా పాఠశాలలో ఈ సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయుడిగా తెలుగు ఉపాధ్యాయుడు డద్రా లక్ష్మయ్య కు సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మీరంబి, అకాడమీ డీన్ అజారుద్దీన్ , ప్రిన్సిపాల్ సఫియా , డైరెక్టర్ సయ్యద్ మియా , డైరెక్టర్ ఆజాద్ సబి హియా అంజు , వైస్ ప్రిన్సిపాల్ మాధవి,డి రాములు , పుల్లయ్య , సర్పంచులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 04

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రామాయంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి, గొల్లిపర్తి, రెడ్డి కాలనీ, ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ విస్తృతంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న భద్రతా ఏర్పాట్లపై రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ గారు, ఎస్ఐ బాలరాజ్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, అప్రమత్తతతో ఉండాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ గారు సూచించారు. ఎలాంటి ప్రలోభాలు, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రామాయంపేట్ లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న సిబ్బందికి అప్రమత్తంగా ఉంటూ తనిఖీ చేయాలని, ప్రజలకు సూచిస్తూ 50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేకపోతే నగదు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంట రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్ఐ బాలరాజ్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గమ్మ దర్శనానికి సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు





- భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాల కల్పన
- రెండు రోజులకు ముందే జాతర ఏర్పాట్లను పూర్తి చేయాలి
- ఏడుపాయల జాతర సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ దిశా నిర్దేశం

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 04:(తెలంగాణ పత్రిక)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగే ఏడుపాయల వన దుర్గ భవాని జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా దుర్గమ్మ దర్శనాన్ని కల్పించేలా అధికారులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ సూచించారు. ఈనెల 15 నుండి 17 వరకు ఏడుపాయల్లో నిర్వహించే మహాశివరాత్రి జాతరకు సంబంధించిన సమీక్షా సమావేశం హరిత హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర రోజున ఎన్నో వయా ప్రయాసలకు ఓర్చి అమ్మవారిని దర్శించుకునేందుకు గాను లక్షలాదిమంది భక్తులు ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధికి చేరుకుంటారని ఆయన తెలిపారు. వచ్చిన ప్రతి భక్తుడు అమ్మవారి దర్శనం చేసుకొని తన్మయత్వంతో ఏడుపాయల క్షేత్రాన్ని విడాలన్నారు వీఐపీ పాసులను అత్యధికంగా జారీ చేయడం వల్ల సామాన్య భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యానికి ఇబ్బంది కలుగుతుందన్నారు. విఐపి పాసులను జారీ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఏటా భక్తుల రద్దీ అంతకంతకు పెరుగుతుం డడంతో ఏడుపాయల పరిసర ప్రాంతాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైనటువంటి ఏర్పాట్లను చేయాలని శాఖ అధికారులను ఆదేశించారు.

**భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాల కల్పన**

ముఖ్యంగా మరుగుదొడ్లు త్రాగునీటి సదుపాయం అమ్మవారి దర్శన ప్రాంతంలో వివులైన్లో ఏర్పాటు వంటి విషయాల్లో అధికారులు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి త్రాగునీటి సౌకర్యాలకు అదనంగా మరిన్ని చోట్ల త్రాగునీటి ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రస్తుతం ఉన్నటువంటి మూత్రశాలలు మరుగుదొడ్లను వినియోగంలోనికి తీసుకురావడంతో పాటు నూతనంగా అవసరం ఉన్నచోట ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూత్ర శాలలు ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చూడాలన్నారు. అందుబాటులో శిక్షణ పొందినటువంటి గజ ఈతగాలను ఉంచాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. అలాగే ముందుగానే వారికి పరీక్షలు నిర్వహించి షిఫ్ట్ గా ఉన్న వారిని తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అంతకుముందు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని పార్కింగ్ కేంద్రాల వద్ద లైటింగ్ సిస్టం తో పాటు సౌండ్ సిస్టంను అందుబాటులో ఉంచాలన్నారు.

**రెండు రోజులకు ముందే జాతర ఏర్పాట్లను పూర్తి చేయాలి**

అవసరమైన చోట్ల బార్కెట్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డిపిఓ యాదయ్య మాట్లాడుతూ. జాతర నిర్వహణ కోసం 1080 మంది పంచాయితీ కార్యదర్శులతో పాటు 640 మంది పారిశుద్ధ్య కార్మికుల సేవలను వినియోగించుకోనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి షాపు వద్ద ప్రత్యేకంగా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసి చెత్తను వేరు సేకరించేందుకు గాను అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జాతరలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు గాను విద్యుత్ శాఖ నుండి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆ శాఖ ఎస్ఈ వివరించారు మీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు రమాదేవి, మహిపాల్ రెడ్డి, నాగ్సన్ పల్లి సర్పంచ్ సుశీల, జడ్పీ సీఈవో ఎల్లయ్య, ఈవో వీరేశం, డి.ఎస్.పి ప్రసన్న కుమార్, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ విష్ణువర్ధన్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

# తెలంగాణను అప్పుల్లో తోచిన ప్రభుత్వం బీఆర్ఎస్

- కమిషన్ల కోసమే బీఆర్ఎస్ పాలన


రామాయంపేట ఫిబ్రవరి 04 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఇన్చార్జ్ మంత్రి వివేక్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుతో, కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమాన్ని గాలికొది లేసి,కేవలం కమిషన్లే ధ్యేయంగా అప్పటి ప్రభుత్వం అడుగులు వేసిందని బీఆర్ఎస్ పాలనలో కుటుంబ సభ్యులకే పదవులు కట్టబెడుతూ సామాన్యులను మోసం చేశారని మండిపడ్డారు. అప్పుల ఊబిలో తెలంగాణ గత ప్రభుత్వం సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించిందని ఆ భారాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మోయాల్సి వస్తోందని వివేక్ ఆవేదన వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీగా దోచుకున్నారని అభివృద్ధిని కేవలం సిద్దిపేట,గజ్వేల్, సిరిసిల్లకే పరిమితం చేశారని దుయ్యబట్టారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్లను నిర్మించకుండా కేవలం ఫామ్ హౌస్లకే ప్రాధాన్యత ఇచ్చారని ఎద్దేవా చేశారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.సొంత ఆస్తులపై ఉన్న శ్రద్ధ ప్రజల అభివృద్ధిపై లేదని విమర్శించారు. అప్పుల ఊబీలో ఇరుక్కుపోయిన రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు... సీఎం రేవంత్ రెడ్డి

- గూడూరులో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన
- ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు అని మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన.... ముఖ్యమంత్రి
- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపిస్తాయి






మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 4:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగసభ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు వచ్చి ఆయొక్క సభను విజయవంతం చేయడం జరిగింది. అయొక్క సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు డిపాజిట్లు కూడా దక్కవని వారు జోష్యం చెప్పారు. మిర్యాలగూడ పట్టణంలోని గూడూరులో 200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూలుకు శంకుస్థాపన చేసి ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించారు. మీ బిఆర్ఎస్ ప్రభుత్వ భూములలో ఫామ్ హౌస్ కట్టుకొని జీవనం సాగిస్తున్నారు. కేసీఆర్ ఫోన్ టాపింగ్ పేరుతో రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఫోన్లో టాప్ చేసిన వ్యక్తి జాతిపిత ఏ విధంగా అవుతాడు అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేసీఆర్ ను ముసుకు వేయకుండా అరెస్ట్ చేయ లేదు అంతవరకు సంతోష పడాలి. పోలీసులు మంచోళ్ళు కాబట్టి సరి పోయింది. ఈ యొక్క బహిరంగ సభ ప్రాంగణనికి వచ్చిన మహిళలు ఇంతమంది రావటం చూస్తుంటే మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం ఖాయమైందని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో అన్ని మున్సి పాలిటీలు, కార్పొరేషన్ లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని చెప్పారు. విద్యార్థులు మహిళలు, రైతులు ఉద్యోగుల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. మూడు కోట్ల 15 లక్షల మందికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. ఆసియా ఖండంలోనే మిర్యాలగూడ రైస్ విలువలు అధికంగా ఉన్న ప్రాంతం కావున వరి అధికంగా పండి స్తున్నారు. సన్న ఒడ్లు కు కాంగ్రెస్ ప్రభుత్వంలో 500 రూపాయల బోనస్ ఇస్తున్నామనీ పేర్కొన్నారు. ఏప్రిల్ లో నూతన బడ్జెట్లో ఇందిరమ్మ ఇల్లు సంఖ్య పెంచుతామాని చెప్పారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఇచ్చిన డబ్బులు తీసుకోండి వారికి ఓటు మాత్రం వెయ్యకండి అని అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు తనను ఎన్నో అవమానాలు కు ఇబ్బందులకు గురించి చేస్తున్నారని అయినా వారిని పట్టించుకోకుండా కార్యకర్తల కోసం పని చేసుకుంటూ వెళుతున్నాను అని చెప్పారు. మిర్యాల గూడ జిల్లాగా ప్రకటించాలని ఈ సందర్భంగా కోరారు. ఇందిరమ్మ ఇండ్లు మరో నాలుగు వేల పెంచి నియోజకవర్గానికి కేటాయించాలని ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఇతర ఎమ్మెల్యేలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు జానారెడ్డి యొక్క చెప్పులు మోసినావ్ జాగ్రత్త ఉండు ఒళ్ళు చింతపండు అయితది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడుకును కాదని నీకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే నువ్వు కెసిఆర్ కు గులాము గిరి చేసావని. కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను బెదిరింపులు చేస్తున్నావు ఖబర్దార్ ఇలాంటి చేసినట్లయితే ఒళ్ళు చింతపండు అయితే ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకొ అని వారిని హెచ్చరించారు. అదేవిధంగా చేస్తే ఎక్కడినుండి వచ్చినవో అక్కడికి నీవు మళ్ళీ ఖమ్మం పోవాల్సి వస్తది జాగ్రత్త అని ఘాటుగా వార్నింగ్ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క సభకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ టి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయడం జరిగింది.